# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | సోమవారం, 21 - అక్టోబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 75 | పేజీలు 09 | వెల : 6/-




## బోనస్ లేదు.. రైతు భరోసా రాదు

- ఇదేం పాలన..11 నెలల్లో ఒక్క మంచి పనైనా చేసిందా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన రేవంత్‌రెడ్డి : మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గతంలో రెండు పంటలకు కాదు, మూడు పంటలకు రైతు భరోసా ఇవ్వాలని చెప్పిన రేవంత్‌రెడ్డి.. అధికారంలోకి వచ్చాక ఒక్క పంటకు కూడా రైతు భరోసా ఎందుకు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. దేవుళ్ల మీద ఒట్లు వేసి ప్రజలకు ఇచ్చిన మాట తప్పిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని, పథకాల కాలం పోయి ఫొటోలకు ఫోజులిచ్చే కాలం వచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల మాత్రం చావుకబురు చల్లగా చెప్పినట్టు నాట్లు వేసి, కోతలు కోసిన రైతు ఖరీఫ్‌కు పైసలు లేవని చెప్పడం హాస్యస్పదమన్నారు. బోనస్ లేదు.. రైతు భరోసా రాదు.. ఇదేనా కాంగ్రెస్ పాలనని ఎద్దేవా చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం, కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం అలరు బలరు పేరుతో దసరా సమ్మేళనాలు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన

మిగతా 9లో..

## ఇసుకా సురుల ఇష్టారాజ్యం



8లో..

## నేటినుంచే గ్రూప్-1 మెయిన్స్



- హెచ్ఎండీఏ పరిధిలో 27 వరకు పరీక్షలు
- ఉత్కంఠకు తెరదించిన ప్రభుత్వం
- పరీక్షా కేంద్రాల వద్ద పోలీసుల పటిష్ట బందోబస్తు
- మధ్యాహ్నం ఒకటిన్నర వరకే అభ్యర్థులకు అనుమతి
- ఆ తర్వాత గేట్లు మూసివేత
- హాజరుకానున్న 31,383 మంది అభ్యర్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు షెడ్యూల్ ప్రకారమే సోమవారం నుంచి యథాతథంగా జరగనున్నాయి. హెచ్ఎండీఏ పరిధిలో ఈనెల 27వ తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. అయితే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలపై చివరి వరకు ఉత్కంఠ కొనసాగింది. ఈ పరీక్షలను వాయిదా వేయాలనీ, 29 జీవోను రద్దు చేయాలని అభ్యర్థులు శనివారం పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఈ సమయంలో గ్రూప్-1 పరీక్షలు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయా? లేదా? అన్నది చర్చనీయాంశంగా మారింది. మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, అధికారులు, న్యాయ నిపుణులతో అర్ధరాత్రి వరకు చర్చలు జరిగాయి. ఆదివారం ప్రభుత్వం కీలకమైన ప్రకటన చేస్తుందంటూ ప్రచారం జరిగింది. కానీ ఆదివారం రాత్రి వరకు ఎలాంటి ప్రకటన వెలువడ లేదు. ఇంకోవైపు గ్రూప్-1 మెయిన్స్

మిగతా 9లో..

## దేశానికే రోల్‌మోడల్‌గా హైదరాబాద్

**ఐఎస్‌బీ విద్యార్థులు రాష్ట్రంలో పనిచేయాలి**
**అద్భుతమైన నాలెడ్జ్ ఇస్తాం**
**ఐఎస్‌బీ లీడర్‌షిప్ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దేశానికి హైదరాబాద్‌ను రోల్‌మోడల్‌గా నిలపడమే లక్ష్యమని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ఇతర రాష్ట్రాలు పట్టణాలతో తాను హైదరాబాద్‌ను పోల్చబోననీ, తన పోటీ న్యూయార్క్, లండన్, పారిస్, టోక్యో, సియోల్‌తోనే అని చెప్పారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) క్యాంపస్‌లో ఆదివారం జరిగిన లీడర్‌షిప్ సమ్మిట్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐఎస్‌బీలో చదువు పూర్తైన విద్యార్థులు తప్పనిసరిగా తెలంగాణలో కనీసం రెండు, లేదా మూడేండ్లు పనిచేయాలని కోరారు. ప్రభుత్వం వారికి కార్పొరేట్ కంపెనీల తరహాలో మంచి జీతాలు ఇవ్వలేకపోయినా, జీవితానికి సరిపడా సవాళ్లు, లక్ష్యసాధన అనుభవాలను అందిస్తామ న్నారు. ఒలింపిక్స్‌లో స్వర్ణపతకాలు గెలవడమే లక్ష్యంగా తాము క్రీడాకారుల్ని తీర్చిదిద్దాలని భావిస్తున్నా మన్నారు. రాష్ట్రంలోని అనేక రంగాల్లో అద్భుతమైన వ్యాపార అవకాశాలు ఉన్నాయనీ, వాటిని అంది పుచ్చుకొనేందుకు ఐఎస్‌బీ విద్యార్థులు కృషి చేయాలని కోరారు. జీవితంలో సవాళ్లు, త్యాగాలు లేకుండా గొప్ప విజయాలు సాధించే నాయకులుగా ఎదగలేమని చెప్పారు. మంచి నాయకుడికి ధైర్యం, త్యాగం,



సమయస్ఫూర్తి ఉండాలని అన్నారు. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, మన్మోహన్ సింగ్, పీవీ నరసింహారావు వంటి మహానేతల జీవితాలను అధ్యయనం చేస్తే వారు డబ్బు, సమయం, వ్యక్తిగత జీవితం సహా అనేక త్యాగాలు చేశారనీ, అదే సమయంలో వారిలోని ధైర్యం, తెగువ కూడా మనకు కనిపిస్తాయని ఉదహరించారు. సమస్యలపై ప్రజలతో మమేకమయ్యేందుకు నాయకుడు ఎప్పుడూ సిగ్గుపడకూడదనీ, నిత్యం వారితో సంబంధాలు పెట్టుకోవాలనీ, పేదలు, ధనికులు ,చిన్నా, పెద్దా అన్న భేదం లేకుండా సమాన గౌరవం ఇస్తూ స్నేహ భావంతో అందరిని కలుపుకుపోవాలని దిశానిర్దేశం చేశారు. ఐఎస్‌బీ విద్యార్థులు హైదరాబాద్, తెలంగాణతో పాటు న్యూ ఇండియాకు బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని కోరారు. తెలంగాణను లక్ష కోట్ల డాలర్ల జీడీపీ ఆర్థిక వ్యవస్థగా

మిగతా 9లో..

## తొలి టెస్టులో టీమిండియా చిత్తు

**8 వికెట్ల తేడాతో విజయం సాధించిన న్యూజిలాండ్**

**బెంగళూరు:** తొలి టెస్టులో భారత్ పరాజయంపాలైంది. తొలి రోజు నుంచే టీమిండియాను శాసించిన న్యూజిలాండ్ భారత గడ్డపై చరస్మరణీయ విజయాన్ని అందుకుంది. మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా బెంగళూరు వేదికగా జరిగిన తొలి టెస్టులో కివీస్ జట్టు 8 వికెట్ల తేడాతో టీమిండియాను చిత్తు చేసింది. చివరి రోజు భారత బౌలర్లు అద్భుతం చేస్తారని భావించిన టీమిండియా అభిమానుల ఆశలపై నీళ్లు చల్లారు. దీంతో 107 పరుగుల లక్ష్యాన్ని అలవోకగా ఛేదించి సిరీస్‌లో 10 ఆదిక్యంలోకి దూసుకెళ్లింది. దాదాపు 36 ఏళ్ల తర్వాత భారత గడ్డపై న్యూజిలాండ్ టెస్ట్ మ్యాచ్ గెలిచింది. చివరిసారిగా 1988లో న్యూజిలాండ్ చివరిసారిగా టెస్ట్ మ్యాచ్‌లో విజయం సాధించింది. 107 పరుగుల స్వల్ప లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన న్యూజిలాండ్ 27.4 ఓవర్లలో 2 వికెట్లు 110 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. విల్ యంగ్ 48 (నాటౌట్),



రచిన్ రవీంద్ర 39 (నాటౌట్) న్యూజిలాండ్ విజయంలో కీలక పాత్ర పోషించారు. ఇక భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా ఒక్కడే 2 వికెట్లు తీసాడు. అక్టోబర్ 24 నుంచి పుణే వేదికగా రెండో టెస్ట్ ప్రారంభం కానుంది.

మిగతా 9లో..

## అనుమతులుంటే కూల్చేయం

**హైడ్రా కమిషనర్ రంగనాథ్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

చెరువుల్లో నిర్మాణ అనుమతులు మంజూరైన భవనాలను హైడ్రా కూల్చివేయదని హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. కూల్చివేస్తారంటూ, చర్యలు తీసుకుంటారంటూ హైడ్రాపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ భయాందోళనలను సృష్టిస్తున్నారని, వాటిని ఎవరూ నమ్మరాదనీ రంగనాథ్ తేల్చిచెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామని, చెరువుల్లో అనుమతులున్న నిర్మాణాలకు ఏలాంటి ఇబ్బంది ఉండదనీ, హైడ్రా వాటిని కూల్చివేయదని కమిషనర్ స్పష్టంచేశారు. చట్టబద్ధమైన అనుమతులు ఉన్న అన్ని రియల్ ఎస్టేట్ వెంచర్‌ల వారు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని వెల్లడించారు. చెరువుల దగ్గర వచ్చే నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తుందని తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామనీ, హైడ్రా చట్టపరంగా చర్యలు తీసుకుంటుందనీ, అనుమతులు లేకుండా కొత్తగా



నిర్మిస్తున్న కట్టడాలను చట్టం పరిధిలోనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంగనాథ్ వివరించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
21-10-2024



## జాతీయ స్థాయికి ఎంపికైన యోగ సాధకులను అభినందించిన ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జాతీయస్థాయి యోగ పోటీలకు ఎంపికైన జిల్లా సాధకులను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త అభినందించారు. ఈనెల 24 నుండి 27 వరకు హిమాచల్ ప్రదేశ్ లోని ఉనా లో గల ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరగున్న 49వ జాతీయ స్థాయి యోగాసన పోటీలలో జిల్లా సాధకులు వివిధ కేటగిరీలలో ప్రాతినిధ్యం వహించనున్నారు. వీరిలో ఎమ్. అన్షుల్ విజయ్ హై స్కూల్, డీ. స్మైత్రిక కాకతీయ ఒలంపియాడ్ సుభాష్ నగర్, బీ. వర్షిత్ కాకతీయ ఒలంపియాడ్ యమునా క్యాంపస్, కే. శ్రీనిధి ఎస్సార్ జూనియర్ కాలేజ్ వీరంతా జాతీయస్థాయి యోగాసన పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయస్థాయిలోనూ మెడల్స్ సాధించి జిల్లా కీర్తిని చాటాలన్నారు. తమ వంతు బాధ్యతగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. దీనికి కృతజ్ఞతా పూర్వకంగా జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో యోగ సంఘం అధ్యక్షురాలు ఐశ్వర్య కాలే, ప్రధాన కార్యదర్శి గంగాధర్, ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షుడు లింగయ్య, యోగ శిక్షకురాలు రజిత, లోహిదాస్, సాయి శ్రీధర్ నాయక్, సంగీత తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతీశీల ఆలోచనలు సజీవంగా ఉండాలి








### పురుగుల అన్నం.. నీళ్ల చారు నుంచి మెరుగైన భోజనానికి పిడిఎస్యు పోరాటమే కారణం

### విద్యార్థి ఏ మార్గాన్ని ఎంచుకోవాలో పిడిఎస్యు జెండా నేర్పుతుంది

### పిడిఎస్ మొదటి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురువా రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రగతిశీల విద్యార్థుల ఆలోచనలు సజీవంగా ఉండాలని పి.డి.ఎస్.యూ మొదటి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురువారెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో న్యూ అంబేద్కర్ భవన్ లో పి.డి.ఎస్.యూ 50వ అర్ధ శతాబ్ది ఉత్సవ సభను పి.డి.ఎస్.యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారెడ్డి మాట్లాడుతూ శ్రీకాకుళ, నక్సల్ బరి పోరాటాలు వెల్లువెత్తుతున్న కాలంలో ప్రగతీశీల ఆలోచన విధానంతో పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం ఏర్పడిందని అన్నారు. సమాజం పట్ల బాధ్యతగా ఎలా ఉండాలో పి.డి.ఎస్.యూ నేర్పుతుందని, మంచి ఆలోచన విధానాన్ని పెంచుతుందని గుర్తు చేశారు. విశ్వవిద్యాలయాల ముందు ఎగిరే పిడిఎస్యు జెండా ఏ విద్యార్థి ఎటు వైపు దారి ఎంచుకోవాలో నేర్పుతుందన్నారు. ప్రభుత్వ హాస్టల్స్ లలో పురుగుల అన్నం, నీళ్లచారు నుంచి ఏ రోజు కొంత మెరుగైన భోజనం అందుతుంది అంటే అది పి డి ఎస్ యు పోరాటాల వల్లనే అని అన్నారు. బడిలో చెప్పని చదువులు బ్రతుకులో తరిచి చూసి భవితవ్యపు జీవితానికి దారులు వేసేలా చేసేదే ఈ డి ఎస్ యు అని ఉద్ఘాటించారు. అసమానతలు లేని సమాజ ఏర్పాటు ప్రస్తుత విద్యార్థుల మీద ఉందని అన్నారు. మన లక్ష్యం గొప్పదైతే ఎన్ని సమస్యలైనా ఎదుర్కోవాలి ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ ఆర్. లింబద్రి మన లక్ష్యం గొప్పదైనప్పుడు ఎన్ని సమస్యలైనా ఎదుర్కోవాలని, 80% మం ది విద్యార్థులు ప్రైవేటు సెక్టార్ లో చదువుకుంటున్నారని, వారిలో ప్రగతిశీల భావాజాలాన్ని వారి లో పెంపొందించాలని, ఇలాంటి సమ్మేళనాలు మరిన్ని జరుపుకోవాలని ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ ఆర్. లింబాద్రి అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ పి.డి.ఎస్.యూ నాయకులు పద్మారావు, మాధవరావు, శ్రీదేవి, శ్రీహరి, సాయి కుమార్, ఆకుల పాపయ్య, భాస్కర్, సంఘం, బి.ఎన్. బి, భూమన్న, విజయ రేఖ, అరుణ రేఖ, దాసు, గౌతమ్ ప్రసాద్, పరుచూరి శ్రీధర్, సల్ల సత్య నారాయణ, శ్యామ్, రమేష్, పస్క నర్సయ్య, సరిత, ఎల్ బి రవి, ప్రస్తుత అధ్యక్ష కార్యదర్శులు ఆర్. గౌతం కుమార్, జన్నారపు రాజేశ్వర్, కార్తీక్, ప్రిన్స్ , తదితరులు పాల్గొన్నారు.

## నాయకా..న్యాయం చేయు..



### ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన వర్శిటీ లెక్చరర్లు

### కాంట్రాక్టు ప్రొఫెసర్లుగా గుర్తించాలని వినతి

### వేతనాలు పెంచాలని డిమాండ్

### వర్సిటీల్లో అసమానతలపై పిర్యాదు

### న్యాయానికి ఎమ్మెల్సీ కోదండరాం హామీ

### సన్మానించి వినతి పత్రం అందజేసిన లెక్చరర్లు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అరకొర వేతనాలతో కొన్నేళ్లుగా యూనివర్సిటీల్లో పని చేస్తున్న తమను కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ యూనివర్సిటీ పార్ట్ టైం లెక్చంర్స్ అసోసియేషన్ ఎమ్మెల్సీ కోదండరాంకు వినతి చేసింది. ఈ మేరకు అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ప్రసన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కోదండరాంను ఆదివారం అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో జరిగిన రాజకీయ జేఏసీ సమావేశంలో వినతి పత్రం సమర్పించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మినిమం టైం స్కేల్ కల్పిస్తూ, వెంటనే అమలు చేయాలని కోరారు. విద్యార్హతలు ఉన్నప్పటికీని, సమాన పనికి సమాన వేతనం అమలు కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర ధరలు నింగినంటిన ప్రస్తుత సమయంలో ఓ పిరియడ్ కు కేవలం రూ.700 మాత్రమే చెల్లిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. యూనివర్సిటీల్లో పార్ట్ టైం లెక్చరర్ల ను, చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన చెందారు. తమను కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా గుర్తించినప్పుడే, ఈ అసమానతలు తొలగుతాయని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో సైతం తమ పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ కదం తొక్కిందని, మీతో కలిసి నడిచిందని గుర్తు చేశారు. ఓ ప్రొఫెసర్ గా, రాజకీయ జేఏసీ చైర్మన్ గా, ఎమ్మెల్సీగా, విద్యావేత్తగా, టీజేఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షునిగా, ప్రభుత్వ మిత్ర పక్ష నేతగా తమ బాధను అర్థం చేసుకొని సమస్య పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ కోదండరాం న్యాయం చేస్తానని వారికి హామీ ఇచ్చారు. పార్ట్ టైం లెక్చరర్ల సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి, తొందరలోనే న్యాయం చేస్తానన్నారు. ఇందులో భాగంగా ప్రొఫెసర్ కోదండరామ్ ను శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేసి అభినందించారు. అనంతరం సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం లెక్చరర్ల అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు అరిగెల హరిత, కోశాధికారి కొట్టూరి గంగాధర్, నాయకులు, లెక్చరర్లు పాల్గొన్నారు.

# అన్ని హంగులతో అందుబాటులోకి ఏటీసీ కేంద్రాలు






### సత్వర ఉద్యోగ, ఉపాధిని అందించేలా అడ్వాన్స్డ్ కోర్సులలో శిక్షణ

### ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

### అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ భవన సముదాయ నమూనా విడుదల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు అధునాతన హంగులతో అందుబాటులోకి రానున్నాయని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేంద్రాల శాశ్వత భవన నిర్మాణాలు, శిక్షణా తరగతుల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నామని అన్నారు. ఏటీసీ లలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సత్వరమే ఉద్యోగ, ఉపాధి లభించేందుకు విరివిగా అవకాశాలు ఉన్నందున ప్రత్యేక ప్రాధాన్యత కనబరుస్తున్నామని తెలిపారు. టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టిటిఎల్) కంపెనీ సహకారం, సమన్వయంతో యువతలో నైపుణ్యం పెంపొందించడం కోసం ఎన్విటి ఆమోదించిన పరిశ్రమ 4.0 ట్రేడ్‌లలో నైపుణ్య కోర్సులను ప్రవేశపెట్టడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలలో (ఐటిఐ) అధునాతన సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేస్తోందన్నారు. ఏటీసీలలో అధునాతన కోర్సులను పూర్తి చేసిన తర్వాత విద్యార్థులకు క్యాంపస్ డ్రైవ్ (క్యాంపస్ ప్లేస్‌మెంట్స్) నిర్వహించబడుతుందని, డొమెస్టిక్, మల్టీ - నేషనల్ కంపెనీల (ఎమ్మెన్సీ) ద్వారా రిక్రూట్ చేయబడతారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో అప్రెంటిస్‌షిప్, ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని, టాటా మోటార్స్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, కిర్లోస్కర్, మహీంద్రా %\& % మహీంద్రా, హెచ్ఏఎల్, లాక్‌హీడ్ మార్టిన్ యూఎస్ ఆధారిత కంపెనీ మొదలైన 100 కంటే ఎక్కువ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించవచ్చని తెలిపారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో నూతనంగా ప్రవేశపెట్టిన కొత్త కోర్సులను, వాటిని నేర్చుకుంటే కలిగే ఉపయోగాలను ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు.

### మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ :

ఈ కోర్సు కాల వ్యవధి 1 సంవత్సరం వుంటుందనీ, ప్రతి ఏటీసీ సెంటర్ లో సీట్ల సంఖ్య 40 వరకు వున్నాయన్నారు. ఈ కోర్సు లో స్వయంచాలక తయారీ ప్రక్రియలు, నియంత్రణ వ్యవస్థలు, నాణ్యత నిర్వహణలో విద్యార్థులను నైపుణ్యంతో సన్నద్ధం చేయడం వంటివి ఉంటాయి. ప్రోగ్రామింగ్ లాంగ్వేజెస్ (పి ఎల్ సి సి ఎన్ సి ), పారిశ్రామిక ఆటోమేషన్ (సెన్సార్లు, యాక్యుయేటర్లు, నియంత్రణ వ్యవస్థలు), రోబోటిక్స్, మెకాట్రానిక్స్, ప్రోసెస్ కంట్రోల్ అండ్ మేనేజ్మెంట్, నాణ్యత నియంత్రణ, నిర్వహణ, ఎలక్ట్రికల్ %\& % ఎలక్ట్రానిక్స్, న్యూమాటిక్స్, హైడ్రాలిక్స్ లో తర్ఫీదు ఇస్తారు. ఈ కోర్సు నేరుచుకున్న వారు ఆటోమేషన్ టెక్నీషియన్, ప్రాసెస్ కంట్రోల్ ఇంజనీర్, తయారీ ఇంజనీర్, క్వాలిటీ కంట్రోల్ ఇన్స్పెక్టర్, రోబోటిక్స్ మెయింటెనెన్స్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రిషియన్, కంట్రోల్ సిస్టమ్ టెక్నీషియన్ గా స్థిరపడవచ్చు. ఆటోమోటివ్, ఏరోస్పేస్, ఫార్మాస్యూటికల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, రసాయనాలు, టెక్స్ ట్రైల్స్, చమురు, వాయువు పరిశ్రమలలో ఉద్యోగాలకు అవకాశం లభిస్తుంది.

### మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సు :

దీని కాల వ్యవధి 2 సంవత్సరాలు, సీట్ల సంఖ్య 24 చొప్పున ఉన్నాయి. ఈ కోర్సు లో ఎలక్ట్రిక్ వాహనాల నిర్వహణ, మరమ్మత్తు, ట్రబుల్ షూటింగ్లో విద్యార్థులను నైపుణ్యంతో సన్నద్ధం చేయడం వంటివి వుంటాయి. ఎలక్ట్రిక్ వెహికల్ ఆర్కిటెక్చర్, బ్యాటరీ నిర్వహణ వ్యవస్థలు, ఎలక్ట్రిక్ మోటార్ నియంత్రణ, పవర్ ఎలక్ట్రానిక్స్, ఛార్జింగ్ సిస్టమ్స్, భద్రతా ప్రోటోకాల్స్, ట్రబుల్ షూటింగ్, నిర్వహణ వుంటాయి. ఈ కోర్సు నేర్చుకున్న వారు ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నీషియన్ ఇ వి మెయింటెనెన్స్ ఇంజనీర్, బ్యాటరీ టెక్నీషియన్, ఛార్జింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ స్పెషలిస్ట్, ఇ వి సర్వీస్ సెంటర్ మేనేజర్ వంటి ఉద్యోగాలు పొందవచ్చు. ఎలక్ట్రిక్ వెహికల్ తయారీ, ఇ వి సర్వీస్ సెంటర్లు, ఛార్జింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్, ఆటోమోటివ్ పరిశోధన - అభివృద్ధి, పునరుత్పాదక ఇంధన రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమలలో అవకాశాలను కల్పిస్తుంది.

### బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), :

ఈ కోర్సు కాల వ్యవధి 2 సంవత్సరాలు, సీట్ల సంఖ్య 24 చొప్పున ఉన్నాయి. కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్ సాఫ్ట్ వేర్ ను ఉపయోగించి మెకానికల్ డిజైన్, సిమ్యులేషన్, వెరిఫికేషన్లో విద్యార్థులను నైపుణ్యంతో సన్నద్ధం చేయడం జరుగుతుంది.మెకానికల్ డిజైన్ ఫండమెంటల్స్, సిఎడి సాఫ్ట్వేర్ (సాలిడ్వర్క్స్, ఆటోడెస్క్ ఇన్వెంటర్), సి ఎ ఇ సాఫ్ట్వేర్ మోడలింగ్ - అనుకరణ, వర్చువల్ ధృవీకరణ, డిజైన్ ఫర్ మ్యానుఫ్యాక్చురబిలిటీ, రేఖాగణిత డైమెన్షనింగ్, టాలరెన్సింగ్ వంటివి వుంటాయి. ఈ కోర్సు నేర్చుకున్న వారు మెకానికల్ డిజైన్ ఇంజనీర్, డిజైన్ వెరిఫికేషన్ ఇంజనీర్, వర్చువల్ టెస్టింగ్ ఇంజనీర్, ఉత్పత్తి అభివృద్ధి ఇంజనీర్, తయారీ ఇంజనీర్ వంటి వాటికి అర్హులు. ఆటోమోటివ్, ఏరోస్పేస్, పారిశ్రామిక సామగ్రి, వినియోగ వస్తువులు, వైద్య పరికరాలు, శక్తి యుటిలిటీస్, నిర్మాణం వంటి పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది.

### ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్

కాలవ్యవధి 1 సంవత్సరం, సీట్ల సంఖ్య 20 చొప్పున ఉన్నాయి. ఈ కోర్సులో వివిధ హస్తకళలు, ట్రేడ్లలో క్లిష్టమైన డిజైన్లు, నమూనాలు ఉత్పత్తులను రూపొందించడానికి అధునాతన సాధనాలు మరియు సాంకేతికతలను ఉపయోగించడంలో విద్యార్థులను నైపుణ్యంతో సన్నద్ధం చేయడం వంటివి ఉంటాయి. అధునాతన సాధనం నిర్వహణ, ప్రెసిషన్ క్రాఫ్టింగ్, ఫినిషింగ్ టెక్నిక్స్, డిజైన్ వివరణ, విజువలైజేషన్, మెటీరియల్ ఎంపిక, ప్రాసెసింగ్, భద్రతా ప్రోటోకాల్లు మరియు వర్క్ షాప్ నిర్వహణ, కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్ సాఫ్ట్వేర్, 3డీ ప్రింటింగ్, మోడలింగ్. మాస్టర్ క్రాఫ్ట్ మాన్, టూల్ అండ్ డై మేకర్, ప్రెసిషన్ ఇన్స్ట్రుమెంట్ మేకర్, జ్యువెలరీ డిజైనర్ అండ్ మేకర్, ఫర్నిచర్ మేకర్ అండ్ రిస్టోరర్, శిల్పి - మోడల్ మేకర్, ఉత్పత్తి డిజైనర్ వంటి ఉద్యోగాలకు అర్హులు. క్రాఫ్ట్, హస్తకళలు, ఆభరణాలు, వాచ్ మేకింగ్, ఫర్నిచర్, చెక్క పని, శిల్పం తయారీ, ప్రెసిషన్ ఇన్స్ట్రుమెంటేషన్, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్, ఆటోమోటివ్ ఇండస్ట్రియల్ వంటి వాటిలో ఉద్యోగాలకు అవకాశాలను కల్పిస్తుంది.

### అడ్వాన్స్డ్ సి ఎన్ సి మిషినింగ్ టెక్నీషియన్

ఈ కోర్సు కాల వ్యవధి 2 సంవత్సరాలు, సీట్ల సంఖ్య 24 చొప్పున ఉన్నాయి. ఈ కోర్సులో వివిధ హస్తకళలు, ట్రేడ్లలో క్లిష్టమైన డిజైన్లు, నమూనాలు, ఉత్పత్తులను రూపొందించడానికి అధునాతన సాధనాలు, సాంకేతికతలను ఉపయోగించడంలో విద్యార్థులను నైపుణ్యంతో సన్నద్ధం చేయడం వంటివి ఉంటాయి. ఈ కోర్సు నేర్చుకున్న వారు మాస్టర్ క్రాఫ్ట్ మాన్, టూల్ అండ్ డై మేకర్, ప్రెసిషన్ ఇన్స్ట్రుమెంట్ మేకర్, జ్యువెలరీ డిజైనర్ అండ్ మేకర్, ఫర్నిచర్ మేకర్ అండ్ రిస్టోరర్ వంటి ఉద్యోగాలకు అర్హులు. పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన వారు పై కోర్సులలో నేరుగా చేరవచ్చని కలెక్టర్ సూచించారు. తొలి విడతగా జిల్లాలోని నిజామాబాద్ ప్రభుత్వ బాలుర ఐటీఐ, బోధన్, కమ్మర్పల్లి ప్రభుత్వ ఐ.టీ.ఐలలో ఈ నెలాఖరు లోపు ఇంటర్వ్యూకు హాజరై ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వర్షాకాలం సీజన్ కు సంబంధించి రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసాను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ విఠల్రావు అన్నారు. ఇందులో భాగంగా టిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు సిర్ప రాజు ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యప్రకాష్, సుధాం రవి చందర్, లింగం, చింతకాయల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో కీర్తనకు బెస్ట్ బ్యాటర్ అవార్డు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లాకు చెందిన కీర్తన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ లో బెస్ట్ బ్యాటర్ అవార్డును అందుకుంది. నిజామాబాద్ జిల్లాలోని డిచ్పల్లి మండలం లోగల సుద్దపల్లి సాంఘిక సంక్షేమ పాఠశాలలో చదువుతున్న కీర్తన ఇటీవల వరంగల్ జిల్లాలో జరిగిన 9వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల జట్టులో ప్రాతినిధ్యం వహించింది. ఈ టోర్నీలో పాల్గొన్న అన్ని జట్లలో నుంచి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కీర్తన బెస్ట్ బ్యాటర్ అవార్డును సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా సాఫ్ట్బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి శోభన్ బాబు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కే. నవీన్ కుమార్ చేతులమీదుగా అవార్డును అందుకుంది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 21-10-2024


# పదేళ్ల తర్వాత మనం ఉద్యమకారులమని చెప్పుకోవడం ఆశ్చర్యంగా ఉంది





## ప్రజాశక్తితోనే తెలంగాణ రాష్ట్రం సాకారం

## కెసిఆర్ ఒక్కడి వల్ల తెలంగాణ రాష్ట్రం రాలేదు

## తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ యోధుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం అనంతరం 10 సంవత్సరాల తర్వాత మనమే ఉద్యమకారులము అని చెప్పుకోవడం ఆశ్చర్యకరంగా ఉందని, వ్యక్తితో కాకుండా ప్రజల సంఘటిత శక్తితోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు ప్రొపెసర్ కోదండరామ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో టీఎన్జీవో భవనంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేసీఆర్ అనే ఒక వ్యక్తి వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందనే గత భారాస సర్కారు, భారాస పార్టీ ప్రచారం చేయడం తెలంగాణ ప్రజలను అవమానించడమేనని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ జమానాలో నిరుద్యోగ న ు వ ు న ు య న ు పరిష్కరించుమన్నందుకే అరెస్ట్లు చేసి, నిర్బంధాలు అమలు చేసిన నిరంకుశ ప్రభుత్వ నేతలు నేడు నిరుద్యోగ గ్రూప్ వన్ అభ్యర్థులను తమ స్వార్థ%శీ%కోసం వాడుకోవడం దుర్మార్గమని ఆయన ధ్వజమెత్తారు. భారాస పదేళ్ల పాలన విధ్వంసాన్ని తెలంగాణ సమాజం అనుభవించిందని, వాటి తాలూకు శిథిలాల నడుమ తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం జరుగుతున్నదని కోదండరామ్ పేర్కొన్నారు. కేసీఆర్ నియంతృత్వ పోకడలో ధ్వంసం అయిన ప్రభుత్వ వ్యవస్థలు గాడిన పడుతున్నాయని అభివర్ణించారు. ఒక నియంత దశాబ్దాపు పాలన పాపాలపుట్టగా మారినవైనం తెలంగాణ ప్రజల కళ్ళముందు కదలాడుతోందని పేర్కొంటు పాపాల భైరవుల నిజ స్వరూపం తెలంగాణ ప్రజా గమనిస్తున్నదని అన్నారు. తెలంగాణ సమాజం ఒక నియంత పాలన అంతం అనంతరం స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నదని, నేడు ప్రతి వారు ప్రభుత్వ గుమ్మం లోకి రాగలుగుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన వారి కుటుంబాలకు అడుగడుగున అన్యాయమే జరిగిందని, ఆ అన్యాయాన్ని సరిదిద్దాల్సిన బాధ్యత ప్రజాస్వామిక వాదులపై ఉన్నదని కోదండరామ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా భారాస కార్యాలయం ప్రభుత్వ నీటిపారుదల శాఖ స్థలంలో నిర్మించారని, ఆ అక్రమ కట్టడాన్ని కూల్చివేయించే కార్యక్రమం ప్రజలు చేస్తారని తెలంగాణ జేఏసీ చైర్మన్, సీనియర్ న్యాయవాది గోపాల్ శర్మ తెలిపారు. జేఏసీ నేతలు వి. ప్రభాకర్, గైని గంగరామ్ ప్రసంగిస్తూ ఎన్నో ఆశలు, అకా%శీ%క్షలతో, అమరుల త్యాగాలతో సాధించుకున్న స్వరాష్ట్రంలో గత కేసీఆర్ పదేళ్ల పాలన చేదునే మిగిల్చిందని, ప్రజాస్వామిక వాదులు కోరుకున్న తెలంగాణ కానరాలేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు భాస్కర్, డాక్టర్ రవీంద్ర నాథ్ సూరి, పీఓడబ్లు నాయకురాలు గోదావరి, నసీర్, డాక్టర్ పులగం మోహన్, ఆశా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక్ నగర్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బోనాలు





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు బోనాల సమర్పించారు. ఇందులో భాగంగా పాటీగల్లీ వినాయక్ నగర్ నుంచి 100 ఫీట్ల రోడ్డు వద్ద ఉన్న ఐదు చేతుల పోచమ్మ ఆలయం వద్ద అమ్మవారికి బోనాలు సమర్పించారు. బోనాల పండుగ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా వెళ్లి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు, మహిళలు మెట్టు భాగ్యలక్ష్మి, చింతకాయల అలేఖ్య, విజయ, హరిష్మా, ఆకుల అరుణా, సౌజన్య, నర్మదా, వినోద, ముత్యాల వినోద, స్వప్న, అనురాధ పాల్గొన్నారు.

# నుడా చైర్మన్ ను సన్మానించిన సెంట్ ఆన్స్ చర్చ్ సభ్యులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా నియమితులైన కేశ వేణు ను సెయింట్ ఆన్స్ చర్చ్ సభ్యులు సన్మానించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో కేశ వేణును నుడా చైర్మన్ గా నియమిస్తూ ఇటీవల అధికారికంగా వెల్లడించిన సందర్భంగా సోమవారం ఆయన ప్రమాణ స్వీకారోత్సవం ఉన్నందున చర్చ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బాలస్వామి, హ్యారీ విన్సెంట్, ప్రవీణ్ కుమార్, అగస్టీన్, రాజేష్, జాఫ్సన్, బాల భాస్కర్ పాల్గొన్నారు.

# ఎడపల్లి మండలంలో గ్రామ దేవతలకు బోనాలు





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంతో పాటు జాన్కంపేట్, జంలం, గ్రామంలలో ఆదివారం గ్రామ దేవతలకు గ్రామస్తులు బోనాలను సమర్పించారు. ఈమేరకు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆయా కుల సంఘాల సభ్యులు బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా వెళ్ళి గ్రామ శివారుల్లో గల గ్రామదేవత మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ... ప్రతి ఏటా పంటల కోతల ముందు పోచమ్మ, గ్రామదేవతలకు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఈ క్రమంలో పాడి పంటలు, ప్రజల ఆయురారోగ్యాలు బాగుండాలంటూ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని కులాల గ్రామస్తులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# తానాకలాన్ గ్రామంలో ఘనంగా ఊర పండగ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని తానాకలాన్ గ్రామంలో ఆదివారం ఘనంగా ఊరపండగ కార్యక్రమం నిర్వహించారు. ఐదేళ్ల కోసారి ఆనవాయితీగా నిర్వహిస్తూ వస్తున్న ఊరపండగను ఆదివారం రాత్రి నిర్వహించెందుకు గ్రామ పెద్దలు ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం గత శుక్రవారం ముడుపు వేసిన గ్రామస్తులు ఆదివారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊర పండగను ప్రారంబించారు. గ్రామంలో పాడిపంటలు పశుసంపద, గ్రామం సుభిక్షంగా వుండడానికి ఊర పండగ నిర్వమించడం ఆనవాయితీ ఈ ఆనవాయితీ ప్రకారం పండగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను అమలుపరచాలి

## ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వి. కోటేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు రైతులకు ఇచ్చిన హామీలకు కట్టుబడి వాటిని వెంటనే అమలుపరచాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి. కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కేంద్రంలో గల ఎన్ఆర్ భవన్ లో జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర అధ్యక్షులు వి. కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలు చేపడుతున్నాయని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం చారిత్రాత్మక రైతు ఉద్యమానికి ఇచ్చిన లిఖితపూర్వక హామీ, వ్యవసాయ రంగంలో తెచ్చిన మూడు నల్ల చట్టాలను ఉపసంహరించుకొని ఎంఎస్పి మద్దతు ధరల గ్యారంటీ చట్టాన్ని తీసుకువస్తానని రైతు అప్పులను మాఫీ చేస్తానని విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకొని రైతులపై మోపబడిన కేసులు అన్నింటిని ఎత్తివేస్తానని ఉద్యమ సమయంలో మరణించిన కుటుంబాలను ఆదుకుంటానని రైతులందరికీ పరిహారం చెల్లించి వారిని ఆదుకుంటానని, ఇచ్చిన హామీలు అమలు చేయలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాల్లో కార్పొరేట్ కంపెనీలకు పెద్దపీట వేస్తున్నారని పంట భూములను పారిశ్రామికవేత్తలకు బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే విధానాలను అవలంబిస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సైతం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అవుతున్నారని ఈ జిల్లాలో మూతపడిన రెండు చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని, అందుకుగాను మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో సబ్ కమిటీని వేశారని, ఇలా కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించి నడిపించాలని డిమాండ్ చేశారు. ఎన్ సి ఎస్ ఎఫ్ సారంగాపూర్ చక్కర ఫ్యాక్టరీని బెల్లం కేంద్రంగా మార్చి ప్రభుత్వమే నడిపించాలని అన్నారు. బెల్లం కు దేశవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉందని, పైగా దీనికి జిఎస్టి ఉండదని ఈ ప్రాంత రైతులు ఫ్యాక్టరీతెరిస్తే చెరుకు పండించేందుకు సిద్ధంగా ఉన్నారని వారన్నారు. వరి పంట కోతకొచ్చినందున కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం లేదని కోతలు ప్రారంభమై రైతులుపంట ఆరబోసుకుంటున్నందున వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఈ ఖరీఫ్ పంట నుంచి చెల్లించాలని ఇది అన్ని రకాల పంటలకు అమలు పరచాలని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలుపరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య, ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్రయ్య, టి. కృష్ణ గౌడ్, సహాయ కార్యదర్శి ఏ. చిన్నయ్య, శ్రీనివాస్ రెడ్డి, బాబురావు, మార్క్స్, గోపాల్ విటల్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం తోనే రైతు వ్యతిరేక విధానాలు



## సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రమేష్ బాబు విమర్శించారు. నిజామాబాద్ నగర 7 మహాసభను నాందేడ్ సిపిఎం ఆఫీస్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ మూడు వ్యవసాయ చట్టాలను తీసుకురావడం జరిగిందన్నారు. వాటి వ్యతిరేకంగా రైతాంగం పోరాడటంతో వెనక్కి తీసుకున్నారని, కానీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నల్లధనాన్ని వెనక్కి తీసుకురావటంలో విఫలమయ్యారని అన్నారు. కార్పొరేట్ శక్తులకు ప్రజాధనాన్ని కట్టబెడుతూ పేద సాధారణ మధ్యతరగతి ప్రజలకు రాయితీలను కల్పించడంలో సౌకర్యాలను మెరుగుపరచడంలో, ఉపాధి అవకాశాన్ని పెంచడంలో విఫలం అవ్వటం వలన ప్రజల వ్యతిరేకత నుంచి తప్పించుకోవటానికి జెమీలియా ఎన్నికల పేరుతో ప్రజల్ని నియంతృత్వం వైపు తీసుకెళ్లడానికి బీజేపీ ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. అనంతరం సిపిఎం సీనియర్ నాయకులు పెద్ది వెంకట్ రాములు మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు తగ్గటంతో గ్రామీణ ప్రజలు పట్టణాలకు వలసలు పెరిగాయని పట్టణాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు జరిపి ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధుల్లో కోతలు పెడుతుందని, పేదలను మరింత పేదరికంలోకి నెట్టి దారిద్రం పెంచుతున్నారని విమర్శించారు. మరొకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు జరపటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఫలితంగా ప్రజలు సమస్యలను కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నూర్జహాన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన మహిళలకు రక్షణ కరువవుతున్నదని దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు ఇటీవల దేశంలో పెరిగిపోతున్నాయని మనుధర్మ సిద్ధాంతం ప్రకారం మహిళలను వంటింటికి పరిమితం చేసి ఒక విలాస వస్తువుగా చూడటానికి పాలకులు ప్రయత్నం చేస్తున్నారని ఆమె విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు పెంచాలని అప్పుడే ప్రభుత్వాలు ప్రజలకు అనుకూలమైన విధానాలను అనుసరిస్తారని వారు తెలిపారు. ముందుగా పార్టీ మహాసభల ప్రారంభం సూచికగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు శిల్ప లింగం చేత జెండాను ఆవిష్కరింపజేశారు. అనంతరం జరిగిన సభలో పార్టీ నగర కమిటీ సభ్యురాలు బి. అనసూయ అధ్యక్షత వహించారు. ఈ సభలో గత మూడు సంవత్సరాల కాలంలో నగరంలో నిర్వహించిన ఉద్యమ కార్యాచరణను కార్యక్రమాలను నివేదికను నగర కమిటీ సభ్యులు సుజాత వివరించారు. మహాసభలో సిపిఎం నగర కమిటీ సభ్యులు నరసయ్య, రాములు, నరేష్, అనిత, దీపిక, రజియా, రేఖ, పద్మ, సునీత, జ్యోతి, భూమన్న, ఉద్ధవ్, సురేష్, మధు పాల్గొన్నారు.

# నిజాం చక్కర కర్మాగారాన్ని తెరిపించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



నిజాం చక్కర కర్మగారాన్ని తెరిపించాలని నిజాం షుగర్ చక్కెర కర్మాగార కార్మిక సంఘం నాయకులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను కోరారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని టి.ఎన్.జి.ఓ. భవన్ లో ఎమ్మెల్సీ కోదండరాం ను బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ లో గల నిజాం చక్కర కర్మాగార కార్మికులు,నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని ఓపెన్ చేసి అదేవిధంగా పదవీ విరమణ పొందిన కార్మికులకు రావలసిన బకాయిలు చెల్లించే విదంగా చూడాలని వినతిలో పేర్కొన్నారు. ప్రభుత్వం నియమించిన పునరుద్దరణ కమిటీ తొందరగా నిర్ణయం తీసుకుని నిజాం చక్కర కర్మాగారాలను ప్రభుత్వమే ఆదీనంలో తీసుకొని నడిపించాలని కోరారు. గత ప్రైవేటు యాజమాన్యం గ్రాటివిటీ 3.50 లక్షలకు సీలింగ్ చేశారని, కానీ ప్రస్తుతం 20 లక్షలు రూపాయలకు పెంచేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించాలని ఈ సందర్భంగా వారు కోరారు. దీనికి స్పందించిన కోదండరాం వెంటనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, మీకు రావలసి వేతన బకాయి వేతనాలు కూడా ఇప్పిస్తామని బరోసా ఇవ్వడం జరిగిందని కార్మిక సంఘం నాయకులు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ కోదండరాంకు పుష్ప గుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిజాం చక్కర కర్మాగార కార్మిక సంఘం నాయకులు ఉపేందర్, నాగుల రవిశంకర్ గౌడ్, పోల్కస్వామి, శ్రీధర్, సరిచంద్ తదితరులు ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
21-10-2024
4

# ఉద్యోగం సాధించిన యువకునికి ఘనంగా సన్మానం





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన యువకుడు వ్యవసాయ శాఖలో ఉద్యోగం సాధించడంతో గ్రామస్తులు ఆయువకున్ని సన్మానించారు.గ్రామానికి చెందిన కేస్త సత్యనారాయణ దంపతుల కుమారుడు కేస్త శివకుమార్ డోంగ్లీ మండల వ్యవసాయ అధికారిగా (ఏవో) ప్రభుత్వ ఉద్యోగమును పొందగా ఆదివారం గ్రామస్తుల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... తమ గ్రామం నుండి శివకుమార్ ప్రభుత్వ ఉద్యోగం పొందడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. శివకుమార్ ఉద్యోగరీత్యా మరిన్ని ఉన్నత స్థానాలను చేరుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగప్రసాద్,సొసైటీమాజీ చైర్మన్ చిక్కెల లక్ష్మణ్, అగ్గుభూమయ్య,రాజగౌడ్, మిద్దెచిన్నయ్య, జింకలింగం,శాలపోతన్న, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అమ్మవారికి బోనమెత్తిన ఎమ్మెల్యే






టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బోనాల పండుగ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దంపాల్ సూర్యనారాయణ గుప్త బోనమెత్తారు. వినాయక నగర్, కంటేశ్వర్ లో నిర్వహించిన మహాలక్ష్మి అమ్మ వారి బోనాల పండుగ ఊరేగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయ పండుగలలో ఒకటి బోనాల పండు గని రాష్ట్ర వ్యాప్తంగా ఆశడమాసం నుంచి ప్రజలందరు భక్తి శ్రద్దలతో బోనం చేసి అమ్మవారిని కొలవడం అనవయితీగా వస్తుందని అన్నారు. భక్తి శ్రద్దలతో అమ్మవారికి పూజలు చేసి, నైవే ద్యం సమర్పించడం జరుగుతుందని, సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు అధిక పంటలు పండించాలని పిల్లజల్లా, గొడ్డు గోదా అన్నింటిని కాపాడాలని ఆ అమ్మవారిని పూజించడం జరుగుతుందన్నారు. అమ్మవారే స్వయంగా తమ ఇంటికి వచ్చినట్లు భక్తులందరు భావిస్తారని, అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని అన్నారు. అమ్మవారు ఇందూర్ నగర ప్రజలందరిని అష్టఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కాపాడాలని, ఆ అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోల్ల లక్ష్మి నారాయణ, మహాలక్ష్మి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, బీజేపీ నాయకులు,19వ డివిజన్ నాయకులు, మున్నూరు కాపు సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

# 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



**పాత పెన్షన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కోదండరాం కు వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

2003 డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగులుకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ 2003 పాత పెన్షన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆలస్యంగా పోస్టింగ్ లు ఇవ్వడం వలన దాదాపు 9000 ల మంది ఉద్యోగ ఉపాధ్యాయులు సిపిఎస్ విధానం లోకి వచ్చారని, ఇలాంటి వారందరికీ కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ందరికి మెమో 57 ఆధారంగా పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు అమలు చేయాలని సూచించిందన్నారు. దేశం లోని అనేక రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా 2003 ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేశాయని, మన రాష్ట్రం లో కూడా అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో 2003 ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులు రవింధర్, విజయ్ కుమార్, గుత్ప ప్రసాద్, సురేందర్, శ్రీహరి, రామకృష్ణ, ప్రవీణ్ రెడ్డి, గంగాధర్, శ్రీధర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్న జిల్లా బాలికలు





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ ను నిజామాబాద్ జిల్లా బాలికల గట్టు కైవసం చేసుకుంది. ఈనెల 18 నుంచి 20 వరకు ఇన్ఫాంట్ జీసస్ హై స్కూల్ రెడ్డిపాలెం, వరంగల్ జిల్లాలో జరిగిన రాష్ట్ర సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా బాలికల జట్టు ఫైనల్ లో మహబూబ్నగర్ జట్టుతో తలపడి 5 - 4 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి అగ్రస్థానంలో నిలిచారు. దీంతో రాష్ట్ర స్థాయి సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ ను సొంతం చేసుకున్నారు. ఈ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి వరంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కంప రవీందర్, ఎనుమాముల సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లే రాఘవేందర్ ముఖ్య అతిథులు హాజరై వారి చేతుల మీదుగా జిల్లా బాలికల జట్టు ట్రోఫీ, గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వి. ప్రభాకర్ రెడ్డి, మరకంటి గంగా మోహన్ జిల్లా క్రీడాకారులను అభినందించే హర్ష మొత్తం చేశారు. జిల్లా జట్టుకు కోచ్ మేనేజర్లుగా ఈ. నరేష్, సెంథిల్, బూల భాయ్, సౌమ్యరాణి వ్యవహరించారు. జిల్లా క్రీడాకారులు ఛాంపియన్షిప్ సాధించడం పట్ల జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, జిల్లా బేస్బాల్ సంఘం అధ్యక్షుడు ఎల్. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిలు మర్కంటి సుజాత, చిప్ప నవీన్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు పి. నీరజ రెడ్డి, కే. సంగీతరావు, సునీత, జైడి రాజ్ కుమార్, పవన్ కుమార్, రాజేందర్, నాగభూషణం భూపతి, మధు, ఎస్. గంగాధర్, నాగేష్, సురేష్ తదితరులు అభినందించారు.

# రోడ్లపై ధాన్యం కుప్పలు వేయద్దు

**పోలీస్ వారికి రైతులు సహకరించాలి: ఎస్సై మచ్చేందర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



మండల వ్యాప్తంగా ఉన్నటువంటి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కుప్పలు రోడ్డుపై ఆరపోసి ప్రమాదాలకు కారణం కాకూడదని బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి అన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరు రోడ్డుపై ధాన్యం ఆరబోయరాదని హెచ్చరించారు. వాహన దారులు కొన్ని సందర్భాల్లో చూసుకోకుండా ధాన్యం కుప్పలను ఢీకొని ప్రమాదాల బారిన పడే ఆస్కారం ఉందన్నారు. రాత్రి వేళల్లో వాహన దారులు ఆ ధాన్యం కుప్పలను గ్రహించలేరన్నారు. కాబట్టి రైతులేవ్వరు కూడా రోడ్డు పై వరి ధాన్యాన్ని ఆరబోయవద్దని కోరారు. తమ ప్రాణాలను నమ్ముకొని వారి కుటుంబాలు ఉంటాయన్నారు.రైతులు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

# రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం



**టిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు సిర్పా రాజు**

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ

రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా మోసం చేసిందని భారత రాష్ట్ర సమితి పార్టీ నగర అధ్యక్షుడు శిర్ప రాజు అన్నారు. నిజామాబాద్ మాజీ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బీగాల ఆదేశానుసారం ధర్నా చౌక్ లో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం అన్ని జిల్లాల్లో రైతు ధర్నాలు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో రైతు భరోసా ఎగ్గొట్టడం నిరసనగా ఆదివారం ధర్నా చౌక్ లో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, మాజీ జడ్పీ చైర్మన్ దాదన్న గారి విటల్ రావు, మాజీ నుడా చైర్మన్ చామకూర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. అన్నదాతలు కాంగ్రెస్ ప్రభుత్వం పై కన్నెర్ర చేశారని, ఎన్నికల ముందు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు, రైతు భరోసా మర్చిపోయిందని అన్నారు. పంటలు కోతకు వచ్చినా పంటకు రైతు భరోసా ఇవ్వక పోవడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలను అట్టకెక్కించారని విమర్శించారు. రైతుబంధును తుంగలో తొక్కి సగం మందికి మాత్రమే రైతు రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. రైతు భరోసా ఇప్పటివరకు దాని ఊసే లేదన్నారు. రైతుబంధు, రైతు భరోసా లేకుండానే సగం మందికి రుణమాఫీ ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 100 రోజుల్లో 100% రుణమాఫీ చేస్తానన్న మాటలు ఎక్కడికి పోయాయని రైతన్నలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. వెంటనే ఎన్నికల ముందు హామీ ఇచ్చిన 6 గ్యారంటీలతోపాటు, రైతుబంధు, రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్యప్రకాశ్, సుదాం రవిచందర్, దండు శేఖర్, ఎనగందుల మురళి, జగత్ రెడ్డి, పరమేష్, నీలగిరి రాజు, మల్కాయి మహేందర్, గాండ్ల లింగం, చింతకాయల రాజు, విట్టల్, మధుకర్ రెడ్డి, సనఉల్లా, గంగామని పాల్గొన్నారు.

# హెూప్ ఆస్పత్రిలో ఉచిత ఓపి క్యాంప్



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని న్యూ హెూప్ ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన ఉచిత ఓ పి క్యాంపును ఆదివారం బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ ప్రారంభించారు. అనంతరం ఆయనమాట్లాడుతూప్రజలందరూ ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ అంజిరెడ్డి ,ఎండి దావూద్, డాక్టర్ రామ్ చరణ్, హెూప్ ఆస్పత్రి యజమాని హబీబ్, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# పండరిపూర్ స్వాముల పాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరణ చేసిన కాసుల బాలరాజ్



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్స్ వాడ నియోజకవర్గం లో ఈ నెల 28 తేదిన మహారాష్ట్ర లోని పండరిపూర్ కు మహారాజ్ స్వాముల కాలినడకన పండరి పూర్ వరకు యాత్రగా వెళుతున్న సందర్భంగా పాదయాత్ర పోస్టర్ ను ఆదివారం తెలంగాణ రాష్ట్రఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు చేతుల మీదుగాపోస్టర్ ఆవిష్కరణ చేయించినస్వాములు.ఈకార్యక్రమంలోపండరి పూర్ మహారాజ్ స్వాములురాములుమహారాజ్,నాందేవ్ మహారాజ్, శంకర్ మహారాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గోపాల్ రెడ్డి, ఖాలే క్ ,బోర్లం రెడ్డి సంగం అధ్యక్షులు పట్లోళ్ల పర్వా రెడ్డి,బోర్లం గ్రామ మాజీ ఉపసర్పంచ్ మంద శ్రీనివాస్, బోర్లం నాయకులు గోపన్ పల్లి సాయిలు, సయ్యద్ జలీల్, మన్నె చిన్న సాయిలు, బేగరి డాక్టర్ సాయిలు, మంద సాయిలు, స్వాములు,తదితరులు,పాల్గొన్నారు.

# ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులను మర్యాద పూర్వకంగా కలిసిన మస్జీద్ -ఏ -నూర్ నూతన కమిటీ ప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని ఇస్లాంపురా కాలనీ మర్కజ్ -ఏ- ఆహేలే సున్నతుల్ జమాత్ మస్జీద్ -ఏ - నూర్ కమిటీ అధ్యక్షులు షేక్ నయీమ్ రజ్వి ఆధ్వర్యంలో ఆదివారం బాన్సువాడ శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి మస్జీద్ -ఏ- నూర్ నిర్మాణ బిల్లు గురించిచర్చించడంజరిగింది..వారు మాట్లాడుతూ మస్జీద్ -ఏ- నూర్ నిర్మాణ బిల్లు త్వరలో వచ్చే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది..అనంతరం పోచారం శ్రీనివాస్ రెడ్డి ని అధ్యక్షులు షేక్ నయీమ్ రజ్వి శాలువా మరియు పుష్ప గుచ్ఛం తో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మస్జీద్ - ఏ - నూర్ కమిటీ అధ్యక్షులు షేక్ నయీమ్ రజ్వి,ఉపాధ్యక్షులు షేక్ బషీర్, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఇషాక్,కార్యదర్శి అబ్దుల్ రజాఖ్,తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వ విఫలం





**బారాస నియోజకవర్గం నాయకుడు షేక్ జుబేర్**

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

రైతులను ఆదుకోవడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బాన్సువాడ నియోజకవర్గం నాయకుడు, బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్, షేక్ జుబేర్ అన్నారు. టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బారాస పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వానాకాలం రైతు భరోసా చెల్లించక రైతులను మోసం చేసిందని మండిపడ్డారు. 2 లక్షల రుణమాఫీ, 500 బోనాస్, మహిళలకు గృహలక్ష్మి పథకం, రైతు కూలీలకు 12000, నిరుద్యోగులకు జీవన భృతి అమలుచేయడంలోవిఫలమైందని ఆరోపించారు. నిద్రపోతున్న ప్రభుత్వాన్ని లేపే వరకు ప్రజల సహకారంతో బారాస పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ఉండి దశలవారీగా బాధ్యతగల ప్రతిపక్ష పార్టీగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతూ తెలంగాణ ప్రజలను మేలుకొలుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు మోచి గణేష్, గౌస్, రమేష్ యాదవ్, ప్రకాష్, రాజు, సాయిలు, అఫ్రోజ్, తదితరులు, పాల్గొన్నారు.

## 22న హిందూ సంఘాల ఆధ్వర్యంలో బాన్సువాడ బంద్

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ




హిందువుల ఆత్మాభిమానమైన దేవీ దేవతల విగ్రహాలను ధ్వంసం చేయడం ద్వారా హిందూ సంస్కృతిని నాశనం చేయాలని దుర్మార్గపు చర్యలను నిరసిస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో 22న మంగళవారం సంపూర్ణ బాన్సువాడ బందుకు పిలుపునిస్తున్నట్లు హిందూ సంఘాల బాన్సువాడ ఐక్యవేదిక ప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముత్యాలమ్మ విగ్రహం ధ్వంసం విషయంలో ఆందోళన చేస్తున్న హిందువులపై ప్రభుత్వం లాఠీచార్జ్ చేసి గాయపరచరాన్ని తీవ్రంగా ఖండించారు. దేవీ దేవతల విగ్రహాలను ధ్వంసం చేస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్న దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించకుండా వారికి వత్తాసు పలికే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని వ్యాపారస్తులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు, పార్టీలకతీతంగా హిందూ నాయకులు, యువకులు, ప్రజలు, అందరూ స్వచ్ఛందంగా సహకరించి ఉదయం నుండి రాత్రి 12 గంటల వరకు సంపూర్ణంగా బంద్పాటించివిశాలహృదయంతో సహకరించాలని హిందూసంఘాల ప్రతినిధులు బాన్సువాడ వ్యాపార సంఘాల ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

## నిజామాబాద్ లో టాస్క్ ఫోర్స్ ఫుడ్ సేఫ్టీ బృందం విస్తృత దాడులు







**లహరి, వంశీ, ఇంటర్నేషనల్ హెూటల్లు, రెస్టారెంట్లు, ఢిల్లీ వాలా స్వీట్ హౌస్, మసాలా తయారీ ల సెంటర్ లపై దాడులు**

**లభ్యమైన కుళ్లిపోయిన మాంసం, కాలం చెల్లిన పదార్థాలు**

**ఉష్ణోగ్రత ప్రమాణాలు పాటించకుండా రిఫ్రిజిరేటర్లలో నిలువ**

**శాంపుళ్ళు సేకరించి ల్యాబ్ లకు తరలింపు**

**ప్రజారోగ్యంతో చెలగాటమాడే తయారీదారులపై క్రిమినల్ చర్యలుజి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ లో టాస్క్ ఫోర్స్ ఫుడ్ సేఫ్టీ బృందాలు పలు స్టార్ హెూటళ్లపై దాడులు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి, పి. స్వాతి, శీర్షిక బృందం పర్యటనలో నిజామాబాద్ పట్టణంలోని లహరి, వంశీ ఇంటర్నేషనల్ హెూటల్స్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. లహరి ఇంటర్నేషనల్ రెస్టారెంట్ లో రిఫ్రిజిరేటర్ లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మైంటైన్ చేయకపోవడం, ఫుడ్ గ్రేడ్ లేని ప్లాస్టిక్ కవర్లలో భారీగా 122.5 కేజీల 30 వేల రూపాయల విలువ కలిగిన కుళ్ళిన మాంసపు ఉత్పత్తులను నిలువ, హానికర ప్రమాదకరమైన రంగులను కలిపిన చికెన్, రూ.24,200ల విలువ గలిగిన మసాలా మిర్చి పేస్ట్ లను, ఫంగస్ బూజు పట్టిన కూరగాయలను గుర్తించడంతో హెూటల్ యాజమాన్యం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలగకూడదని వెంటనే మాంసపు ఉత్పత్తులను ధ్వంసం చేసి నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా వంశీ ఇంటర్నేషనల్ హెూటల్ లో రూ.24 వేల విలువ గల, హానికరమైన రంగులతో కూడిన మాంసపు ఉత్పత్తులు, ఉడకబెట్టిన మిర్చి పేస్ట్, కాలం చెల్లిన మసాలాపొడులు రిఫ్రిజిరేటర్ లో నిల్వ ఉ ంచడంతో వాటిని ధ్వంసం చేశారు. తర్వాత ఆహార పదార్థాలు తయారు, నిల్వ చేసే కిచెన్ లో సరైన వెలుతురు లేకుండా పూర్తిగా అపరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేస్తూ వినియోగదారుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న హెూటల్ యాజమాన్యంపై తీవ్ర స్థాయిలో మండిపడి పలు ఎఫ్ఎస్ఎస్ఏ కి సంబంధించిన నోటీసులు జారీ చేశారు. పలు అనుమానాస్పద శాంపుల్స్ సేకరించారు. అక్కడి నుంచి మిర్చి కాంపౌండ్ లోని పలు మసాలా, కారం, పసుపు తయారీ కేంద్రాలపై దాడులు జరిపి అనుమానాస్పద శాంపుల్ లను సేకరించి ల్యాబ్ కు తరలించారు. అదేవిధంగా ఇంప్రూవ్మెంట్ నోటీసెస్, పలు ఫుడ్ సేఫ్టీ నోటీసులను జారీ చేశారు. అంతేకాకుండా ఢిల్లీ వాలా స్వీట్ హౌస్ లో సైతం ఆకస్మిక తనిఖీలు చేపట్టడంతో అక్కడ ఉన్న పరిస్థితులను అపరిశుభ్ర వాతావరణం చూసి అధికారులు విస్తుపోయారు. స్వీట్ హౌస్ యాజమాన్యంపై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ ఐన వి. జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పలు నోటీసులు జారీ చేసి అనుమానిత సేకరించి ల్యాబ్ కి తరలించారు. ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు, ఆహారం అమ్మేవారు ఎంతటి వారైనా సురక్షితమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని హెచ్చరించారు. లేని పక్షంలో చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించారు. ఈ టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ ధర్నా లో ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో దద్దరిల్లిన పెన్ పహాడ్

టైమ్స్ అఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి ( పోతరాజు వెంకన్న)



పెన్ పహాడ్ మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట మండలంలోని మాజీ సర్పంచుల ఆధ్వర్యంలో సూర్యాపేట శాసనసభ్యులు గుంత కండ్ల జగదీష్ రెడ్డి సూచనల మేరకు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు చెన్ను శ్రీనివాస్ రెడ్డి, బిట్టు నాగేశ్వరరావు, దారావత్ బిక్షం నాయక్, నాగేందర్ నాయక్, లక్ష్మణ్ రామినేని కృష్ణయ్య మాజీ సర్పంచులు మాట్లాడుతూ...ఎకరానికి రూ. 15 వేలు రైతు భరోసా ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీనిచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయలేదని కాంగ్రెస్ తీరును ఎండగట్టారు.వానాకాలం పంట సీజన్ లో రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధు ను ప్రభుత్వం ఎగ్గొట్టింద ని, అన్నారు. వానాకాలం పంట సీజన్కు రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి చెప్పడం అంటే మోసం చేయడమేనని మండిపడ్డారు. వెంటనే క్షమాపణ చెప్పి రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ను గెలిపిస్తే రైతు బంధు ఇవ్వరని మాజీ సీఎం కేసీఆర్ ముందే చెప్పారన్నారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నిజం చేశారన్నారు. రైతు బంధును పూర్తిగా ఎగ్గొట్టి లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందన్నారు. ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, రుణమాఫీ చేసే వరకు, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని బీఆర్ఎస్ శ్రేణులు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆడబిడ్డలకు లక్ష రూపాయల కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామన్న సర్కారు.నేటికి దానిని ఇవ్వలేక చతికిల పడిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఏ ఒక్క గ్యారెంటీ కూడా కాంగ్రెస్ అమలు చేయలేక పోయిందని ఎద్దేవా చేశారు. అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిన 10 నెలలోనే ప్రభుత్వం చేతులెత్తేసింది అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు ఎస్ కే రఫీ, యగడి మురళి, మీసాల లచ్చయ్య, లింగయ్య, యాకోబు, నెమ్మాది వీరబాబు, బుల్లెద్దు వినోద్, పుట్టల శ్రావణ్ ,గూడపూరి రవి, నక్కపాక నరసయ్య, ఎంపీటీసీ సీతారాములు, దొంత గాని సైదులు వివిధ గ్రామాల టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర అందించడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలు



**కోటగిరి ఏఎంసీ చైర్మన్ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

అ రగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడానికి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని, ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం కోటగిరి మండలం సుంకిని గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సన్నం ధాన్యం రకానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ క్వింటాల్కు ఇస్తుందని ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రైతులకు గుర్తు చేశారు. ధాన్యం కొనుగో లు కేంద్రాల వద్ద రైతులకు ఇలాంటి ఇబ్బందులు జరగకుండా నిర్వాహకులు చర్యలు చేపట్టాలని మార్కెట్ కమిటీ చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాధవరావు పటేల్, మాజీ ఉపసర్పంచ్ దిగంబర్ పటేల్, మాజీ ఎంపిటిసి హనుమంత్ పటేల్ సహజీ పటేల్ పొడు రాజేష్ పటేల్, పెద్దమల్లు శంకర్, మారుతి ,తుకారాం, తదితరులతోపాటు రైతులు, పాల్గొన్నారు.

## తుంగతుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణుల నిరసన



**కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలతో దద్దరిల్లిన తుంగతుర్తి**

సూర్య వెలుగు అక్టోబర్ 20 తుంగతుర్తి ప్రతినిధి

తుంగతుర్తి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఎకరానికి రూ 15,000/- ఇస్తామని హామీ ఇచ్చి, వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన తీరుకు నిరసనగా తుంగతుర్తి నియోజకవర్గంలోనీతుంగతుర్తి మండల కేంద్రాలో రైతుల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ అన్ని మండల గ్రామ శాఖ అధ్యక్షులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఎం.పి అబ్బాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం



టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

స్థానిక మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపి వైద్యులు షేక్ అబ్బాస్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆర్ఎంపి, పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ సంఘ మండల అధ్యక్షులు దేశ గాని కృష్ణ ,మండల కార్యదర్శి బీసు మల్లేశం, కోశాధికారి గంధసిరి శ్రీపాల్, చేతుల మీదుగా అబ్బాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ అబ్బాస్ గ్రామంలో అనేకమంది పేదలకు తన సేవలు అందించి మంచి పేరు తెచ్చుకుని ప్రజల మన్ననలను పొందారు. వారు లేకపోవడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి ఆర్.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాంపల్లి లింగన్న, రేసు వెంకన్న, మాచర్ల ఉపేందర్ ,సుధ గాని నాగేష్, హరీష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



టైమ్స్ అఫ్ వార్తా-వలిగొండ అక్టోబరు 20

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేములకొండ గ్రామంలో. 1992. 1993. బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు ఈరోజు మచ్చగిరి లక్ష్మీ నరసింహ స్వామి వేములకొండ ఫంక్షన్ హాల్ లో 1992 1993 బ్యాచ్ 10వ తరగతి చెందిన విద్యార్థిని విద్యార్థులు కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు..

## మన మాలల పాదయాత్రను జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ అక్టోబర్ 25న భద్రాచ లం నుండి ప్రారంభమయ్యే మన మాలల పా ద య ా త్ర ను జయప్రదం చేయాలని జాతీయ మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంఛార్జ్ బైరి రమేష్, జిల్లా అధ్యక్షుడు గజెల్లి లక్ష్మణ్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం వద్ద పాదయాత్ర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాతీయ మాల మహానాడు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ, నాయకులు, కార్యకర్తలు ఈ పాదయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన సింగరేణి కార్మికుని మృతి


టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



ఇటీవల రామకృష్ణాపూర్ ఫ్లైఓవర్ వంతెనపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ, సింగరేణి కార్మికుడు మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని పాత బస్టాండ్ రాజీవ్ నగర్ ప్రాంతానికి చెందిన నాగుల సంతోష్(24 ) గత గురువారం సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా లోని ఆర్కే7 గనిలో మొదటి షిఫ్ట్ విధులకు హాజరయ్యేందుకు తన ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, రామకృష్ణాపూర్ పట్టణం జాతీయ రహదారి ఫ్లైఓవర్ వంతెన పైన జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కారుణ్య నియామకం కింద ఇటీవల విధుల్లో చేరిన తమ కుమారుడు వృద్ధాప్యంలో తమకు అండగా ఉంటారనుకుంటే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వృద్ధ తల్లిదండ్రులు రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. ఈ మేరకు రామకృష్ణాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నారు.

## చిన్నారులకుజి ఆశీర్వచనాలు

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



చింతకాని మండలం బసవాపురం గ్రామంలో బధల శివ కృష్ణ - దివ్య దంపతుల కూతురు ఓణీల అలంకరణ కార్య క్రమం పాల్గొన్ని చిన్నారులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, సయ్యద్ షాజహాన్, గోదా శ్రీను, మార్గం తిరుమలి రావు తదితరులు.

TIMES OF VARTHA (21-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/21/2024 9:28 AM Page 6



# స్ట్రక్చర్ సమావేశాలు వెంటనే నిర్వహించాలి

**కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

**సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



సింగరేణి యాజమాన్యం గుర్తింపు కార్మిక సంఘంతో వెంటనే స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించి, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, గెలిచిన సంఘంతో ఏరియా స్థాయిలో ప్రతినెల రెండవ మంగళవారం సమావేశాలు నిర్వహిస్తామని చెబుతున్న యాజమాన్యం ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించి పది నెలలు అవుతున్న, చివరకు గుర్తింపు పత్రం ఇచ్చి నెల 10 రోజులు దాటిన ఒక సమావేశం నిర్వహించలేదని, సైతం కనీసం గెలిచిన సంఘం సైతం స్ట్రక్చర్ సమావేశాల కొరకు ఎలాంటి ప్రయత్నాలు చేయకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు స్ట్రక్చర్ సమావేశాల వేదికగా యాజమాన్యంతో విధానపరమైన దీర్ఘ కాలిక ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు. లేని పక్షంలో కార్మికుల నుండి వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఏరియాలో వైద్య సేవలు మెరుగుపరిచాలని, రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో పీడియాట్రిషన్ ను నియమించాలని, గర్భిణీ స్త్రీలు స్కానింగ్ కొరకు ప్రతినెల మంచిర్యాలకు వెళ్లకుండా ఏరియా ఆసుపత్రిలోనే స్కానింగ్ మిషన్ ఏర్పాటుచేసి, టెక్నీషియన్ ను నియమించాలని, కేకే 1 డిస్పెన్సరీలో పూర్తిస్థాయిలో వైద్య సేవలు పెంచి, ఆసుపత్రిని అప్ గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాసీపేట గనులకు వెళ్లే రోడ్డు వెంట వీధిలైట్లు వెంటనే ఏర్పాటు చేసి కార్మికుల ఇబ్బందులు తొలగించాలని కోరారు. యాజమాన్యం బదిలీ వర్కర్లనే పేరుతో పని చేసే వారిని చూడకుండా షిఫ్ట్ లలో వేయడం, నచ్చిన వారిని జనరల్ షిఫ్టులో, డిప్యూటేషన్లో ఉంచడం వల్ల మిగతా కార్మికులు మానసిక ఆందోళనకు గురవుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదని మండి పడ్డారు. గైర్హాజరీలను తగ్గించుకునేందుకు గని ఉన్నతాధికారులు గైర్హాజరు కార్మికులను గుర్తించి పూర్తిస్థాయి కౌన్సెలింగ్ నిర్వహించి, విధులకు వచ్చే విధంగా చూడాలని, గనులపై మస్టర్లు పడి బయట తిరిగే నాయకులతో ముందుగా పని చేయించాలని హితవు పలికారు. చలి కాలం ప్రారంభం కావడంతో కార్మికులకు గరం కోట్లు ఇవ్వాలన్నారు. యాక్టింగ్ ప్రమోషన్లు సెప్టెంబర్లో ఇవ్వాల్సి ఉండంగా ఆలస్యం అవుతున్నాయని, దీనివల్ల పదోన్నతి పొందే వారు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. క్లరికల్ సిబ్బందికి కొత్త ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని, యూనిఫామ్ స్టిచ్చింగ్ రెట్లు ప్రస్తుత ధరల కనుగుణంగా పెంచి,కార్మికులందరికీ వాషింగ్ అలవెన్స్ ఇవ్వాలని, ఏరియా ఆసుపత్రి నుండి కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫరల్ చేసే సందర్భంలో ఆన్లైన్ విధానంతో రిఫరల్ చేయాలని,సహజ మరణాలకు గురవుతున్న గని కార్మికుల కుటుంబాలకు ఆర్థికంగా లబ్ధి జరిగేలా ప్రత్యేక పాలసీని రూపొందించాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారంపై గుర్తింపు సంఘం నిర్లక్ష్యం వహిస్తే ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి నాయకులు నవీన్, ధనిశెట్టి సురేష్, లింగాల రమేష్, నాగరాజు,మనోజ్, అభిలాష్, కిరణ్ లు పాల్గొన్నారు.

# అఖిలపక్ష సమావేశానికి హాజరైన బిసి సంఘం నేత కొండిల్ల శ్రీనివాస్





టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలో సమగ్ర కులగణనకు మద్దతుగా ఆదివారం నిర్వహించిన అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షుడు ఊదారి చంద్రమోహన్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరు కాగా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మని మంజరి, మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, బీసీ కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కుందారపు గణేష్ చారి, సాగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్, వివిధ రాజకీయ పార్టీల, కుల సంఘాల నాయకులు, నాయకులు పాల్గొన్నారు. ఈసమావేశంలో బీసీ కులగణనపై సలహాలు సూచనలు అందజేశారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం





**రైతు భరోసా వెంటనే ప్రకటించాలి**

**బిఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు రైతు భరోసా పేరిట తెలంగాణ రైతాంగాన్ని నిలువునా మోసం చేశారని బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ విమర్శించారు. రాష్ట్రంలోని రైతులందరికీ వర్షాకాలం రైతు భరోసా ప్రకటించకపోవడాన్ని నిరసిస్తూ, వెంటనే రైతు బందు ప్రకటించాలని డిమాండ్ చేస్తూ, బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా ఆదివారం చెన్నూరు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో బిఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేశారు. చెన్నూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అదే విధంగా కోటపల్లి మండల తహాశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. జైపూర్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ, రైతులను నమ్మించి నట్టేట ముంచిన ఓటుకు నోటు దొంగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తీవ్రంగా విరుచుకు పడ్డారు. రాష్ట్రం లోని రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతుల ఓట్ల కోసం మొసలి కన్నీరు కార్చి, రైతు భరోసా కింద 15వేల రూపాయలు అమలు చేస్తామని హామీ ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక వర్షాకాలపు రైతు భరోసా ఇవ్వలేమని చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుమాలిన తనానికి నిదర్శనమని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు విసిగిన ప్రజలు, రైతులు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని ఆయన స్పష్టం చేశారు. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి జైలుకు వెళ్ళడం తప్పదని, చేతనైతే రైతులకు రైతు భరోసా వెంటనే ప్రకటించి, రుణ మాఫీ, రైతు భీమా అమలు చేయాలని, వచ్చే వరి పంటకు ప్రతి క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు భరోసా,ఆరు గ్యారంటీల అమలులో విఫలమైన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టి మరల్చేందుకు హైడ్రా పేరిట కూల్చివేతలకు తెరతీసిందని ఆరోపించారు. రానున్న రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీరయ్య గుడి నిర్మాణానికి విరాళం అందించిన బండి సదానందం



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

జిల్లాలోని దండేపల్లి మండలం రంగంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బీరయ్య ఆలయ నిర్మాణానికి పట్టణంలోని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బండి సదానందం యాదవ్ పది వేల రూపాయలు విరాళంగా అందించి, ఉదారతను చాటుకున్నారు. దండేపల్లి మండల యాదవ సంఘ అధ్యక్షులు అల్లంల సత్తన్న యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం బండి సదానందం యాదవ్ ను ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా బీరయ్య గుడి నిర్మాణానికి సహాకరించాలని బండి సదానందం యాదవ్ ను కోరగా, వెంటనే స్పందించి గుడి నిర్మాణానికి ముందుకు రావడం అబిందనీయమని యాదవ సంఘం నాయకులు అన్నారు. అనంతరం యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ, నిరంతరం యాదవులకు అండగా ఉంటానని, వారి కష్ట సుఖాల్లో తోడుగా ఉండి, వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు అల్లంల పవయ్య యాదవ్, అల్లంల మల్లేష్ ,అల్లంల కుమార్ ,అల్లంల సదానందంయాదవ్,అల్లంల చిన్న సత్తయ్య , అల్లంల మల్లేష్ , ముచ్చర్ల తిరుపతి , కొక్కెర్ల సురేష్ ,ఎలక గణేష్ లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పక్షాన పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్

**జర్నలిస్టుల సమస్యలపై పోరాటం తప్పదు**

**సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి




సమాజంలో భాద్యత గల పౌరులుగా జర్నలిస్టులు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ, బాధ్యతగా వ్యవహరించాలని, అదే సమయంలో జర్నలిస్టులపై జరిగే దాడులను ఐక్యంగా ఎదుర్కొంటూ, హక్కుల కోసం జాగృతమై పోరాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలోని పీఆర్టీయూ భవన్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సభ్యత్వ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ప్రత్యామ్నాయ యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూనే, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యంలో ప్రధాన భూమిక పోషిస్తున్న జర్నలిస్టులు తమ హక్కుల కోసం సంఘటితంగా ఉండాలని పిలుపునిచ్చారు. నిరంతర అధ్యయనం, ప్రజా సమస్యలపై కథనాలు అందిస్తూ, సమాజంలో తమకంటూ స్థానం పొందాలని సూచించారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పదేళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నాయని, గత ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. జర్నలిస్టుల సమస్యలను ఇప్పటికే కొత్త ప్రభుత్వానికి విన్నవించామని, ప్రభుత్వం ఏర్పడి పది మాసాలు గడిచినా ఇంత వరకు పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, పెన్షన్ స్కీం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోరాటం తప్పదని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఇతర జర్నలిస్టు సంఘాలకు ప్రత్యామ్నాయం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం ఇదేనన్నారు. కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వంలో పదవులు పొంది, పాలకులకు తలొగ్గుతూ జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తున్నాయని, పదవులు, పైరవీల కోసం జర్నలిస్టులను పావులుగా వాడుకుంటున్నారని విమర్శించారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తిచేసి, హక్కుల సాధన కోసం పోరాటాలకు జర్నలిస్టులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీనియర్ జర్నలిస్టు మధు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,ఐఎఫ్డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ గుడిగ రఘు, కోశాధికారి ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శులు తన్నీరు శ్రీనివాస్, బిక్షపతి, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు తొట్ల మల్లేశ్ లు పాల్గొన్నారు.

# తుంగతుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణుల నిరసన

**కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలతో దద్దరిల్లిన తుంగతుర్తి**



టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఎకరానికి రూ 15,000/- ఇస్తామని హామీ ఇచ్చి, వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన తీరుకు నిరసనగా తుంగతుర్తి నియోజకవర్గంలోనీతుంగతుర్తి మండల కేంద్రాలో రైతుల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ అన్ని మండల గ్రామ శాఖ అధ్యక్షులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అశోక్‌నగర్‌లో ఆగని ఆందోళనలు

**చలో గాంధీభవన్ ర్యాలీని అడ్డుకున్న పోలీసులు పెద్ద సంఖ్యలో**

**నిరుద్యోగుల అరెస్టులు ఇందిరాపార్కు వరకూ భారీగా పోలీసుల**

**మోహరింపు ఇప్పటికైనా చర్చలు జరపండి : నిరుద్యోగులు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గ్రూప్ 1 పరీక్షలను రీ షెడ్యూల్ చేయడంతో పాటు ప్రిలిమ్స్‌లో తప్పుగా వచ్చిన ఏడు ప్రశ్నలకు అదనపు మా ర్కులు కలపాలని, జి.ఓ నెంబర్ 29 రద్దు చే యాలని కోరుతూ నిరుద్యోగులు మళ్ళీ ఆందోళనకు దిగారు. వారం రోజుల నుంచి సాగుతున్న నిరసనలకు కొనసాగింపుగా ఆదివారం మ ధ్యాహ్నం పెద్ద సంఖ్యలో అభ్యర్థులు అశోక్ నగ ర్ చౌరస్తాకు చేరుకోవడంతో మరోసారి ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. కేవలం ప్రెస్‌మీట్ నిర్వహించి వెళ్ళిపోతామని అభ్యర్థులు విజ్ఞప్తి చేసినా పోలీసుల అనుమతి లేదని వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ని నాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. ఉస్మాని యా యూనివర్సిటీకి చెందిన పలు విద్యార్థి సం ఘాల ప్రతినిధులు సైతం నిరుద్యోగుల నిరసనలకు మద్దతుగా వచ్చారు. గ్రూప్ 1మెయిన్స్ ప రీక్షలు వాయిదా వేయాలని, జీవో 29 ని రద్దు చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ రోడ్లపై బైటాయిస్తున్న అభ్యర్థులను నియంత్రించేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఆగ్రహించిన నిరుద్యోగులు సిఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ చలో గాంధీభవన్ ముట్టడికి పిలుపు ఇచ్చారు. అశోక్ నగర్ చౌరస్తా నుంచి ఇందిరా పార్క్ వైపు వెళ్ళడానికి ప్రయత్నించిన నిరుద్యోగులను బారికేడ్లతో నిలువరించి బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించారు. పోలీసుల అరెస్టులతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అభ్యర్థులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే ఉద్ధేశం ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. రాజకీయాలకు అతీతంగా ఆందోళనలు చేస్తున్నామని, కనీసం చర్చలకు పిలువకపోవడం దారుణమన్నారు. గ్రూప్ 1 పరీక్షలను తాత్కాలికంగా వాయిదా వేసి, జి ఓ నెంబరు 29 ని రద్దు చేయడంలో పాలకులకు వచ్చిన ఇబ్బంది ఏమిటని నిలదీశారు. పోలీసుల నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరని, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల రాజ్యంగ రిజర్వేషన్లు కాపాడేలా జి.ఓ నెంబరు 55ను అమలు చేసేంతవరకు పోరాటం ఆగదని తేల్చి చెప్పారు. కాగా నిరసనలు చేస్తున్న ఓయూ జేఏసీ నేత మోతిలాల్ సహ వందలాది మందినీ పోలీసులు అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
21-10-2024


## తుంగతుర్తి నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన క్రాంతి కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రానికి నూతన ఎస్సైగా రుద్ర కాంతి కుమార్ ఆదివారం నాడు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన ప్రస్తుతం నల్గొండ పట్టణంలోని ఉమెన్స్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. తుంగతుర్తి లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై ఏడుకొండలు సూర్యాపేట ఎస్పీ కార్యాలయానికి అటాచ్ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై కాంత్ కుమార్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకూడదని అన్నారు. తుంగతుర్తి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కొరకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## మూసాపేట్ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు

**చేసిన కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు...**

**అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న తూము వేణు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణం లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న తూము వేణు, ఈ సందర్భంగా తూము వేణు మాట్లాడుతూ అమ్మ వారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని అమ్మ దయవలన అందరూ సుఖసంతోషాలతో, ఆనందం గా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సి ఏం కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావును కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం హైదరాబాద్ నగర ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం కోసం హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కాపాడటం కోసం బీఆర్ఎస్ పార్టీ సాగిస్తున్న పోరాటంలో తనదైన పాత్ర పోషిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ అభినందించారు.

## అయ్యప్ప స్వాముల అన్నప్రసాదంలో పాల్గొన్న తెల్ల హరికృష్ణ

**అయ్యప్ప స్వామిని కొలవడం ద్వారా ఆపదలు తొలగి**

**అష్టైశ్వర్యాలు,సుఖసంతోషాలు కలుగుతాయి : తెల్ల హరికృష**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శ్రీనివాస్ నగర్ నందు నిర్వహించిన అయ్యప్ప స్వాముల అన్నప్రసాద కార్యక్రమానికి భక్తులు, స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని ఆ హరిహర సుతుడైన అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ వారితోపాటు భోజరాజు గురు చరణం కత్తి స్వామి పాల్గొన్నారు, ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ హరిహర సుతుడైన అయ్యప్పను కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు చేకూరుతాయన్నారు. అనంతరం అయ్యప్ప మాలదారులకు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గురు స్వామి, ఆలయ కమిటీ ఛైర్మన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి, స్వామి, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు నాగార్జున స్వామి, (లాలు స్వామి) ఆలయ కమిటీ సభ్యులు ఇంద్రకుమార్ దేవ్, ఉంగరాల స్వామి, వెంకట్ రెడ్డి, దీపక్, హరి, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, మాలధారణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నీకాసైన కాంగ్రెస్ నాయకులు ఎవరో ఎమ్మెల్యే తెలియజేయాలి



**జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు**

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

నీకాసైన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరో.. అవకాశవాదులు ఎవరో.. ఎమ్మెల్యే మందుల సామేలు తెలియజేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నీకాసైన నాయకులు తన వెంట ఉన్నారని అనడం సంతోషకరమని కానీ నేడు ఆయన వెంట బిఆర్ఎస్,బిజెపి పార్టీలో ఉండి అన్ని రకాలుగా లబ్ధిపొంది,వివిధ పదవులు అనుభవించి బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయిన తర్వాత కాంగ్రెస్ గెలుపొందగానే ఏ విధంగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారని ఎమ్మెల్యే తెలియజేయాలని కోరారు.నాలుగు పార్టీలు మారి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారికి నేడు గుర్తింపు ఉందని 10 సంవత్సరాలు పార్టీ కోసం పని చేసి జైళ్లపాలైన కార్యకర్తలని, ఎమ్మెల్యే గెలుపు కోసం పార్టీ గెలుపు కోసమే పోరాటం చేశామని అట్టి కార్యకర్తలని గుర్తించడం లేదన్నారు. సూర్యాపేటలో దామోదర్ రెడ్డి పై యుగ తులసి పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి 18 లక్షలు కాంగ్రెస్ పార్టీ ఓటమి కోసం తీసుకున్న వ్యక్తిని తన వెంట ఏ విధంగా తిరగనిస్తున్నారో ఎమ్మెల్యే తెలియజేయాలన్నారు. అంతేకాకుండా గత కొద్ది రోజుల క్రితం గోదావరి జలాలు ఆలస్యం కావడంతో బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ వచ్చి కరువు వచ్చిందన్న వ్యక్తి నేడు కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు.గత కొద్ది రోజుల క్రితం ఆరు పార్టీలు మారిన వ్యక్తిని పార్టీలోకి ఎలా చేర్చుకున్నారని గుర్తు చేశారు. కార్యకర్తలు నాయకులు కష్టపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించి తీరామని ఎవరిని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారని తమకు తెలియజేయాలన్నారు. ఇందిరమ్మ కమిటీలో ఇతర పార్టీల నుండి వచ్చిన వారిని నేడు చేర్చుకుంటే ఊరుకునేది లేదన్నారు. ఇతర పార్టీ నుండి వచ్చిన వారికి అవకాశం కల్పిస్తే ఇన్నాళ్లు కష్టపడిన వారు ఏమవుతారని,వలసవాదులకి నేడు గుర్తింపు ఏర్పడిందన్నారు.ఈ విషయమై గాంధీభవన్ కు వెళ్లి పార్టీలు మారే వారికే గుర్తింపు ఉందా అన్న విషయం అడిగి తెలుసుకుంటున్నామన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరపాక సత్యం,బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రమేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శిగ నసీర్ గౌడ్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త -జాజిరెడ్డిగూడెం





తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనిత చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి రజక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి కోసం ముక్తి కోసం అలనాటి తెలంగాణ విముక్తి కోసం చేసిన త్యాగాలు మరువలేనివని ప్రజల గుండెల్లో అవి చిరస్థాయిగా నిలిచిపోతాయని గుర్తు చేశారు.గత ప్రభుత్వం ఐలమ్మ చేసిన త్యాగాలను పూర్తిగా మర్చిపోయిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చాకలి ఐలమ్మ జయంతి వేడుకను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు.అదే విధంగా చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా కోఠి మహిళా విశ్వవిద్యాలయం పేరును వీర వనిత చాకలి ఐలమ్మ పేరు పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ వీర చరిత్ర మరువలేనిదని కొనియాడారు. ఐలమ్మ స్ఫూర్తితోనే కాంగ్రెస్ సర్కార్ కూడా ముందుకు సాగుతోందని చెప్పుకొచ్చారు.భూముల ఆక్రమణలు అడ్డుకోవడంలో చాకలి ఐలమ్మనే తమకు స్ఫూర్తి అన్నారు.గ్రామంలో ఐలమ్మ విగ్రహ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు.విగ్రహదాత గుడిపల్లి మధుకర్ రెడ్డికి పలువురు దాతలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరూరి యోగానంద చార్యులు,బీరవోలు సోమిరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి,సామ అభిషేక్ రెడ్డి, పూలే అంబేద్కర్ ఆశ పోరాట సమితి అధ్యక్షులు ఈదుల వీరపాపయ్య,పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరపాక సత్యం,బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శిగ నసీర్ గౌడ్,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పొన్న హరిప్రసాద్,బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు కూర శంకర్,రజక సంఘం నాయకులు, గ్రామస్తులు నాయకులు

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా డబ్బులను చెల్లించాలని రాస్తారోకో

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం




రైతులకు ఇవ్వవలసిన వర్షాకాల సీజన్ కు సంబంధించి ఎగ్గొట్టిన రైతుభరోసా డబ్బులను వెంటనే చెల్లించాలని మాజీ జడ్పీటీసీ,బిర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు.మండల పరిధిలోని ఆదివారం అర్వపల్లి చౌరస్తాలో వారి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కడారి నరేష్,ఓర్సు వెంకన్న,సంపతి కిరణ్,దుబ్బాక ఎల్లంరాజు, లింగంపల్లి రవీందర్, కసనబోయిన వెంకన్న,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొట్టేపాక సైదులు,ఖమ్మంపాటి కర్ణాకర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరబోయిన పెద్దయ్య,మామిడాల రాజలింగం,వివిధ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.



## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ 'హ్యాపీ సండే'

హైదరాబాద్ : పర్యావరణ పరిరక్షణకు కంకణబద్ధుడై వివిధ ప్రాంతాలలో పర్యావరణంతో కూడిన ప్రకృతి అందాలతో పాటు అబ్బుర పరిచే విభిన్న పక్షుల విన్యాసాలను తన కెమెరాలో నిక్షిప్తం చేస్తు పర్యావరణ ప్రేక్షకులను గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త, పర్యావరణ పరిరక్షకుడు, జంతు ప్రేమికుడు, మాజీ ఎంపి జోగినపల్లి సంతోష్‌కుమార్ ఆశ్చర్య చకితులను చేస్తుంటారు. వీకెండ్‌లో ఆయన తీసే చిత్రాలు నెటిజన్లను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. పర్యావరణ హితాన్ని ప్రతి ఒక్కరిలో అలవర్చుకునే విధంగా ఆయన పర్యావరణంతో కూడిన ప్రతి అంశాన్ని వీకెండ్ సమయాల్లో తన కెమెరాల్లో బంధించి తన హితులు, సన్నిహితులతో పాటు పర్యావరణ ప్రేమికులను అలరించే రీతిలో తన ట్విట్టర్‌లో పొందుపరుస్తుంటారాయన. హ్యాపీ సండే పేరిట ఆయన తీసే అద్భుత చిత్రాలు పలువురి మన్ననలను చూరగొంటున్నాయి.

## రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేలు**

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి సొసైటీ,శ్రీ ఉమామహేశ్వర స్వామి సొసైటీ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలన్నారు.కొనుగోలు కేంద్ర నిర్వాహకులు అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర నిర్వాహకులు నిమ్మల నిరంజన్, బొల్లం సైదులు,గౌని వెంకన్న,మాదగాని సుదర్శన్,కుంభం సురేష్,జెరిపోతుల రాంప్రసాద్, దాసరి సోమయ్య, నర్సింగ వెంకటేశ్వర్లు,గోగుల రామ్మూర్తి, బోయపల్లి వీరసోములు, బట్టమేకల వెంకన్న, సందీప్, నాగరాజు, యాదగిరి, నర్సయ్య, లింగయ్య రైతులు, నాయకులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..

**ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి





ఆల్విన్ కాలనీ డివిజన్ జయ శంకర్ కాలనీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఆదివారం జయ శంకర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో శ్రద్ధ గ్లోబల్ హాస్పిటల్ వారిచే ఫ్రీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపుకు ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతు ఉచిత మెడికల్ క్యాంపులను నిర్వహించటం గొప్ప పరిణామం అని అభినందించారు. డాక్టర్లు డి. వై. నాయుడు ఎంబీబీఎస్ ఏ ఎఫ్ ఐ హెచ్(మెడికల్ డైరెక్టర్) .సౌమ్య(గైనకాలోజిస్ట్),. ఉమా (ఫిజిషియన్),. వెంకట కుమారి, విజయ్ భార్గవ్(జనరల్ మెడిసియన్) స్టాఫ్ స్వప్న, సుధారాణి, సువర్ణ, అనిల్ తో కలిసి ప్రజలకు ఈసీజి,బిపి,షుగర్, జనరల్ హెల్త్ గైనకలజిస్ట్,ఫిజీషియన్ సేవలు అందించారు. సుమారు 350 మంది వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం.విగ్నేష్,జయ శంకర్ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## బాలానగర్‌లో సిపిఎం పార్టీ 2వ మహాసభలు విజయవంతం

**మండల కార్యదర్శిగా ఐలాపురం రాజశేఖర్ ఎన్నిక**

**మూసీ ప్రక్షాళనపై అఖిల పక్షం సమావేశం ఏర్పాటు చేయాలి : ఐలాపురం రాజశేఖర్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి






ప్రజా ఉద్యమాలు నిర్వహించి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడమే సిపిఎం ప్రధాన లక్ష్యమని జిల్లా కార్యదర్శి సత్యం అన్నారు. ఆదివారం కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ మండల పరిధిలో సిపిఎం పార్టీ బాలానగర్ మండల మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా కార్యదర్శి పి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణా రావు హాజరయ్యారు. మహాసభలను సీనియర్ నాయకుడు చెన్నకేశవులు జండాను ఆవిష్కరించగా సీనియర్ నాయకుడు వెంకటనరసయ్య సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ముఖ్య అతిథులు పార్టీ జిల్లా కార్యదర్శి పి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణా రావుమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుచేయాలని, మూసీ ప్రక్షాళనపై అఖిల పక్షం సమావేశం ఏర్పాటుచేసి నిర్ణయాలను తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బాలానగర్ శోభన సెంటర్లో, శ్రీ శ్రీ నగర్ ప్రాంతంలో పాదచారుల వంతెన నిర్మించాలని, మండలంలో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అరికట్టాలని కోరారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా ఐలాపురం రాజశేఖర్, వెంకట్ నర్సయ్య, కె ఎస్, శర్మ, విజయ, శంకర్, మాధవ్, చైతన్య, దీపరాజ్ మండల సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సభకు పార్టీ సభ్యులు జగన్, సుగుణ, భాగ్య లక్ష్మి, భారతి, రాజ, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు...

## త్వరలో హైదరాబాద్-యాదాద్రి ఎంఎంటీఎస్ పనులు

**కేంద్ర బొగ్గు గనుల శాఖమంత్రి జి.కిషన్ రెడ్డి**

**చర్లపల్లి రైల్వే టెర్మినల్ సందర్శన**

హైదరాబాద్-యాదాద్రి ఎంఎంటీఎస్ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్, రైల్వే అధికారులతో కలిసి ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీతో నిర్మాణం చేశామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి తెలంగాణకు రైల్వేల విషయంలో అన్యాయం జరిగిందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక నూతన రైల్వే లైన్ల నిర్మాణంలో చొరవచూపి అభివృద్ధి చేస్తున్నదని తెలిపారు. హైదరాబాద్‌లో సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడతోపాటు అదనంగా చర్లపల్లి నాలుగో నూతన రైల్వే స్టేషన్‌గా రాబోతుందని తెలిపారు. దాంతో నగరంలో ట్రాఫిక్ తగ్గుతుందని చెప్పారు. ప్రధాని నేతృత్వంలో ఈ రైల్వే స్టేషన్‌ను తక్కువ సమయంలో నిర్మించామని, ఇప్పటికే 98 శాతం పూర్తయ్యిందని తెలిపారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ నిర్మాణానికి రూ. 430 కోట్లు ఖర్చు చేసినట్టు చెప్పారు. రైల్వే ట్రాక్ నిర్మాణంతో పాటు కొత్త టెక్నాలజీతో అన్ని సదుపాయాలు కల్పించామన్నారు.

చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి వెళ్లడానికి కనెక్టివిటీ రోడ్లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. భరత్ నగర్, మహాలక్ష్మీ నగర్ వైపున 80 అడుగుల మేర రోడ్లు కావాలని సూచించారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ తయారు చేసిందని, వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సెప్టెంబర్ 25ననే చెప్పిన టైమ్స్ ఆఫ్ వార్త

## భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కలకుంట్ల రేఖ బాబురావు

**వైస్ చైర్మన్‌గా బైసు రాజేష్**

**సభ్యులుగా 12 మందిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ**

టైమ్స్ ఆఫ్ వార్త యాదాద్రి








కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నామినేట్ పదవులు భర్తీకి శ్రీకారం చుట్టిన అనంతరం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన నియోజకవర్గంలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం ఇచ్చారు. ఇందులో భాగంగా భువనగిరి మున్సిపాలిటీ బిఆర్ఎస్ చైర్మన్ పై ప్రతి పక్షాలు మొక్కుబడిగా ప్రవేశపెట్టిన తీర్మానం వీగిపోవడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోదాంశెట్టి వెంకటేశ్వర్లు భారీ మున్సిపల్ చైర్మన్గా నియమించడంలో ఎమ్మెల్యే పాలు కలిపి ఆయనను చైర్మన్ చేయడంలో సఫలీకృతుడయ్యాడు. ఇందులో భాగంగా నియోజకవర్గ స్థాయిలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాలను ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తున్న సందర్భంగా భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ మహిళ గా రిజర్వ్ చేయబడటంతో రాజకీయ విశ్లేషకుల అంచనాలను తలకిందులు చేస్తూ భవనగిరి మండలం బల్లెపల్లి రామాయణం చెందిన కల్వకుంట్ల రేఖ బాబురావును చైర్మన్గా, వైస్ చైర్మన్ గా వయసు రాజేష్ పేర్లను ప్రతిపాదించడమే గాక మరో 12 మంది సభ్యులుగా ప్రతిపాదిస్తూ పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వాంగీకరిస్తూ నెంబర్.770 తేది.10-10-2024 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులుగా కొలిచేలిమి శ్యం, తాడూరి నరసింహ, బానోతు దేవి సింగ్, మడ్డి అంజిరెడ్డి, రేణిగుంట లాలయ, చిన్నం శ్రీనివాస్, పిట్టల రంజిత్, కుక్క దానయ్య, ధీరవత్ శీను, దేశెట్టి చంద్రశేఖర్,పొద్దటూరి ప్రశాంత్, రంగా కిష్టయ్యలను పాలకవర్గం సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంతేగాక యాదాద్రి భువనగిరి జిల్లా మార్కెట్ కమిటీ అధికారి తో పాటు అసిస్టెంట్ డైరెక్టర్ వ్యవసాయ శాఖ అధికారితో పాటు భువనగిరి మున్సిపల్ చైర్మన్ ను ఏసయ్య మార్కెట్ కమిటీ సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవి కోసం భువనగిరి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూడా పోటీపడ్డ విషయం తెలిసిందే, అయినప్పటికీ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అభిష్టాన మేరకే భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ అభ్యర్థులతో పాటు 12 మంది సభ్యుల పేర్లను ప్రతిపాదిస్తూ ప్రభుత్వానికి పంపి ఉత్తర్వులు పొందటం జరిగింది. భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులుగా తాడూరి నరసింహ ఎమ్మెల్యే గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం గమనార్హం. ఇందులో భాగంగా భువనగిరి నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సి మహిళా రిజర్వ కావడంతో భువననిగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆచితూచి అడుగులు వేశారు. తన ప్రధాన అనుచరుడు భువనగిరి మండలం బొల్లెపల్లి గ్రామానికి చెందిన కలకుంట్ల బాబురావు సతీమణి కలకుంట్ల రేఖ బాబురావు పేరును చైర్మన్ పదవికి ఖరారు చేసారు. అంతేకాక భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి బొమ్మలరామారం మండలానికి చెందిన ఒకరికి కేటాయించగా మిగతా పాలకొరకు డైరెక్టర్లు గా నియోజకవర్గంలోని ప్రతి మండలానికి ప్రాతినిధ్య వహించే విధంగా అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిసింది. ఈ మేరకు చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్ల పేర్లను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రతిపాదిస్తూ సంబంధిత శాఖ మంత్రి కి ప్రతిపాదనలు పంపినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ఈ పదవులను ఆశించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు దొనకొండ వనిత, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ సతీమణి కూడా ఈ పదవిని ఆశించిన వారే. అయితే కలకుంట్ల రేఖ బాబురావు పేరును ప్రతిపాదించే ముందు వారిరువురిని ఎమ్మెల్యే తన నివాసానికి పిలిపించుకొని సుదీర్ఘ చర్చలు జరిపి తదనంతరం శ్రీమతి రేఖ బాబురావు పేరు ప్రతిపాదించినట్లు విశ్వసనీయమైన సమాచారం.

# ఇసుకా సురుల ఇష్టారాజ్యం

**కూపన్ల మాటున ఇసుక కుమ్మేస్తాం!**

**ఇసుక తరలించ వద్దంటూ ఆయకట్టు రైతులు ఆగ్రహం!**






టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ఆదివారమా ఆగలేమే అంటున్నారు ఇసుక వ్యాపారులు మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలో ఇసుక దందాకి అడ్డు అదుపు లేకుండా పోతుంది ఇన్ని రోజులు రాత్రులు మాత్రమే గోప్యంగా ఈ దందా కొనసాగుతున్నప్పటికీ ఆదివారం మరొక అడుగు ముందుకేసి పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో రోజంతా ఈ దందాని కొనసాగించారు. గతంలో విపత్కర పరిస్థితులు ఎదురై ఆకేరు నదిలో నీటి చుక్క లేకపోవడంతో ఆయకట్టు పొలాలు ఎండిపోవడం జరిగింది.ఒకపక్క రైతులు పొలాలు ఎండిపోతాయి కుర్రో అని మొత్తుకున్న మా దందా స్టైల్ ఇంతే అంటూ ఇసుక వ్యాపారులు రేచ్చిపోతున్నారు.

**కూపన్ల మాటున ఇసుక కుమ్మేస్తాం**

ప్రభుత్వానికి రుసుము చెల్లించి ఒకటి రెండు ట్రాక్టర్లు మాత్రమే ఇసుక రవాణా కి అనుమతి పొందినప్పటికీ ఆ ట్రాక్టర్ అనుమతిని మాటున పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో వందల ట్రిప్పుల ఇసుకను అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వాఆదయానికి గండి కొడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. శని ఆదివారాల్లో కూపన్ లు లేనప్పటికీ అధికారుల పరోక్ష సహకారంతోటే ఇదంతా నడుస్తుందంటూ ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు.కూపన్లు ఉన్న ట్రాక్టర్లు తప్ప ఇతర ట్రాక్టర్లు ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాంప్ యజమానులకి నోటీసులు ఇవ్వాలని ఈ దందాకు అడ్డుకట్ట వేయాలని అలాగే పొలాలు కోతకు వచ్చేవరకు ఇసుక కూపన్లను పూర్తి గా బంద్ చేయాలని ఆయకట్టు రైతుల డిమాండ్ చేస్తున్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలి

**వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



గత 10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగులకు నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉద్యోగాలను ఇవ్వకుండా మోసం చేశారని వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం అన్నారు. ఆదివారం వర్ధన్నపేటలో ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలలో అన్ని వర్గాలను కేసీఆర్ మోసం చేశారని, ఎన్నికల్లో నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. నిరుద్యోగులు కష్టపడి చదివితే కేసీఆర్ ప్రభుత్వంలో పేపర్ లీకులు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తులను నట్టేట ముంచి నాశనం చేశారని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వంలోకి మరోసారి రావాలని ఉద్దేశంతో అందరి ఫోన్లు ట్యాపింగ్ చేసి, నీచమైన రాజకీయానికి పాల్పడ్డాడని అన్నారు. త్వరలోనే పేపర్ లీకులు, ఫోన్ ట్యాపింగ్ లో బిఆర్ఎస్ బడా నేతలు జైలుకు వెళ్లడం ఖాయం అని జోస్యం చెప్పారు. 10 సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని లక్షల కోట్లకు పైగా దోచుకు తిన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు ప్రయత్నిస్తున్న సిఎం రేవంత్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. మీలాగా అబద్ధాలు చెప్పి అధికారంలోకి రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తుందని, అందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. బిఆర్ఎస్ అబద్ధపు మాటలు నమ్మవద్దని అన్నారు. 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ చేయని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన10 నెలలలో చేస్తే ఓర్వలేని ప్రతిపక్ష నేతలు సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

# వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**అధ్యక్షుడిగా మల్లెపాక కుమార్, గౌరవ అధ్యక్షుడిగా ఐత ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి మల్లేశం**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



వర్ధన్నపేట మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని శ్రీ రాజ రాజేశ్వర దేవస్థానం ప్రాంగణంలో ప్రింట్ మీడియా నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా ఐత ప్రవీణ్ కుమార్ (క్రాంతిజ్యోతి), అధ్యక్షులు మల్లెపాక కుమార్ (జర్నలిస్ట్ వార్త ), ఉపాధ్యక్షులు బుర్ర వెంకటరమణ (ఏకశిల మీడియా), మునుకుంట్ల దేవేందర్ (ప్రజాజ్యోతి ), ప్రధాన కార్యదర్శి నాంపల్లి మల్లేశం (న్యూస్ పేజ్), కార్యదర్శి బండారి విక్రమ్ (మన తెలంగాణ ), ప్రచార సమన్వయ కర్త పసునూరి మురళి (ఆంధ్రప్రభ), కోశాధికారి పిట్టల భాస్కర్ (టైమ్స్ ఆఫ్ వార్త), ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్ (ప్రజా పక్షం), కార్యవర్గ సభ్యులు గడ్డం నాగరాజు (తరంగాలు), కత్తి కుమారస్వామి(వేణు) (సామాజిక తెలంగాణ), చెంచర్ల సతీష్ (వెలుగు), దీకొండ శివకృష్ణ (త్రినేత్రం) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈసమావేశంలో సమ్మెట రాజు (అక్షర విజేత), సట్ల అనిల్ (వాస్తవం), ఆభర్ల రాజ కొమురయ్య (స్పాట్ వాయిస్), తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కుమారస్వామి మాట్లాడుతూ... తనను ఏకగ్రీవంగా ఎన్నికున్న సహచర మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మీ అందరి సహకారంతో జర్నలిస్టుల సమస్యలకై కృషి చేస్తానని అన్నారు.

# టీమిండియా చిత్తు

**సర్ఫరాజ్, పంత్ శ్రమ వృథా..**

(మొదటి పేజీ తరువాయి)..



ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులకే కుప్పకూలింది. అనంతరం న్యూజిలాండ్ 402 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. రచిన్ రవీంద్ర(134) సెంచరీతో సత్తా చాటగా.. డెవాన్ కాన్వే(91), టీమ్ సౌథీ(65) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా మూడేసి వికెట్లు తీయగా.. సిరాజ్ రెండు వికెట్లు పడగొట్టాడు. బుమ్రాకు ఓ వికెట్ దక్కింది.

అనంతరం 356 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ 462 పరుగుల భారీ స్కోర్ చేసింది. సర్ఫరాజ్ ఖాన్(150) సెంచరీతో చెలరేగగా.. రిషభ్ పంత్(99) తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. విరాట్ కోహ్లీ(70), రోహిత్ శర్మ(52) హాఫ్ సెంచరీలతో రాణించారు. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ, విలియమ్ ఓ రూర్కీ మూడేసి వికెట్లు తీయగా.. ఆజాజ్ పటేల్ రెండు వికెట్లు పడగొట్టాడు.

**అగ్రస్థానంలోనే భారత్..**

తొలి టెస్టులో న్యూజిలాండ్ చేతిలో ఓడినా వరల్డ్ టెస్టు ఛాంపియన్ షిప్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలోనే కొనసాగుతోంది. ఇక అంతకుముందు బంగ్లాతో జరిగిన రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్ చేసిన విషయం విధితమే. ఇక తొలి టెస్టులో చారిత్రక విజయానందుకున్న న్యూజిలాండ్‌కు బూస్ట్ లభించినట్టైంది. శ్రీలంక చేతిలో 2-0తో టెస్టు సిరీస్ కోల్పోయిన న్యూజిలాండ్‌కు ఈ విజయం భాగా కలిసొచ్చింది. భారత్‌పై 8 వికెట్ల తేడాతో విజయం సాధించడంతో టెస్టు చాంపియన్‌షిప్ ర్యాకింగ్స్‌లో న్యూజిలాండ్ రెండు స్థానాలు ఎగబాకి నాలుగో స్థానానికి దూసుకెళ్లింది. ఈ క్రమంలో ఇంగ్లండ్, దక్షిణాఫ్రికాలను వెనక్కు నెట్టింది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పట్టికలో భారత్ నంబర్ 1లో ఉండగా.. ఆస్ట్రేలియా, శ్రీలంకలు వరుసగా 2, 3 స్థానాల్లో కొనసాగుతున్నాయి.



# తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ బంధు ప్రకటించాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకోవాలి**

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ బంధును ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ సమావేశానికి పోతు జ్యోతిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు ఎదుర్కొన్న సమస్యలు అడిగి తెలుసుకొని అనంతరం మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం కేటాయించి, జారండ్ ప్రభుత్వం తరహాలో ప్రతి నెల ఉద్యమకారుడుకి రూ.25 వేల రూపాయలు పెన్షన్ అందజేయాలని కోరారు. అదేవిదంగా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ఉచిత రైలు, బస్సు సౌకర్యాలు కల్పించాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవం, సంక్షేమం కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ పాటుపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు, జిల్లా అధ్యక్షులు నందగిరి రజనీకాంత్, వరంగల్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నల్ల వంటలక్క, నియోజకవర్గ కన్వీనర్ చిలువేరు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రజిరు, జిల్లా కార్యదర్శి అల్లి యాదగిరి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మహేశ్వరం వేణు, మండల అధ్యక్షులు ఎండీ అన్వర్, పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్, వేలేరు మండల అధ్యక్షులు శ్రీపతి సారంగపాణి, నాయకులు ఐత ప్రవీణ్ కుమార్, మాశెట్టి లక్ష్మణ్, తోటకూరి శ్రీధర్, బుర్ర వెంకటరమణ, చిదురాల కేదారి, దాసరి బిక్షపతి, బక్కతట్ల రాజు, మామిండ్ల చెన్నయ్య, పసునూరి రాజశేఖర్, గోధుమల మధుసూదన్, దుబ్బ సాగర్, గడ్డం సంతోష్, రామగిరి యాకంబ్రం, అంబటి ఎల్లస్వామి, గడ్డల బాలరాజు, బచ్చల సాయన్న, బొజ్జ ప్రభాకర్, వన్నాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# బోనస్ లేదు.. రైతు భరోసా రాదు

(మొదటి పేజీ తరువాయి)..

దసరా సమ్మేళనంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలిసి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ 11 నెలల్లో ఒక్క మంచి పనైనా చేసిందా అని ప్రశ్నించారు. ఫార్మాసిటీ స్థానంలో ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేస్తామని చెబుతున్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఆయన నలుగురు సోదరుల రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే ఫ్యూచర్ సిటీ నాటకం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రీన్ ఫార్మా ఏర్పాటుకు తాము 14వేల ఎకరాల భూమి సేకరించగా.. నేటి ముఖ్యమంత్రి ఫార్మాసిటీ రద్దు చేస్తామని చెప్పి రైతులను మోసం చేశాడని అ న్నారు. త్వరలోనే తమ ఎమ్మెల్యేలతో కలిసి 9 గ్రామాల్లో పర్యటించి, ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బతుకమ్మ పండుగకు చీరలు లేవని, దసరా పండుగ కళ తప్పిందని, గణేష్ పండుగ పండుగలా లేదని అన్నారు. చిట్టినాయుడికి ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టడానికే సరిపోయిందని తెలిపారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలి స్తామని హామీ ఇచ్చిన రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి.. వారికి మాత్రమే ఉద్యోగాలు తెచ్చుకు న్నారని, జీవో 29 తెచ్చి నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు. గతంలో చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డితోనే కొట్లాడి తెలంగాణ సాధించు కున్నామని.. ఈ చిట్టినాయుడు ఎంత అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి, గ్రంథా లయ కమిటీ మాజీ చైర్మెన్ సత్తు వెంకట రమణా రెడ్డి, నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, కటేష్, చంద్రయ్య, అంజిరెడ్డి, కిషన్‌గౌడ్, రమేష్‌గౌడ్, మందా సురేష్, ఆకుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

**దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన రేవంత్‌రెడ్డి : మాజీ మంత్రి హరీశ్‌రావు**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మానకొండుర్ నియోజకవర్గ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం అలరు బలరు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావుతో కలిసి హరీశ్‌రావు హాజరై మాట్లాడారు. ఈ సమావేశం చూస్తే 2001 నాటి రోజులు గుర్తుకు వస్తున్నాయని అన్నారు. రసమయి బాలకిషన్ ఉద్యమ సయమంలో ధూంధాం పేరిట ఎంతో జాగతం చేసిందని గుర్తుచేశారు. అలాగే మరోసారి రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ మీద పోరాటానికి మరో ధూంధాం మొదలుపెట్టే రోజులు వచ్చాయని అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను తీసుకువచ్చి రేవంత్‌రెడ్డి హామీలు ఇప్పించిందని, కాంగ్రెస్ హనీమూన్ పీరియడ్ అయిపోయిందని, ఇక పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. గ్రూపు-1 యువతపై అరాచకంగా బందిపోట్లు, దొంగలను కొట్టినట్టు ఇష్టం ఉన్నట్టు కొడుతున్నారని.. ఓట్లప్పుడు రాహుల్ గాంధీ లైబ్రరీ పోయి విద్యార్థులను బతిమిలాడారని, ఇప్పుడు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాల అమలుకు, పేదలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే పైసలు లేవంటాడని, మరి మూసీకి రూ.1.50లక్షల కోట్లు ఎక్కడినుంచి వచ్చాయని అన్నారు. ప్రజల తరుపున పోరాటం చేస్తామంటే వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని, తనమీద, కేటీఆర్ మీద బుల్డోజర్లు ఎక్కిస్తా అంటున్నాడని ఆరోపించారు. పేదలకు అన్యాయం జరిగితే చావడానికైనా సిద్ధమని చెప్పారు. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపడమే ప్రతిపక్షం బాధ్యతని, ఆ పనే కేసీఆర్, బీఆర్ఎస్ చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు, నాయకులు పాల్గొన్నారు.

# దేశానికే రోల్‌మోడల్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)..



మార్చాలనీ, దానికోసం హైదరాబాద్‌ను 60 వేల కోట్ల డాలర్ల నగరంగా మార్చాలనేదే తమ లక్ష్యమని వివరించారు. ఐఎస్‌బీ విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడికి వెళ్ళినా పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలు, సామాన్య ప్రజలతో తెలంగాణ, హైదరాబాద్ గురించి మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామనీ, గచ్చిబౌలిలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సౌత్ కొరియా వంటి చిన్న దేశం ఒలింపిక్స్‌లో అనేక పతకాలు సాధించిందనీ, ఇంత పెద్ద భారతదేశం ఒక్క బంగారు పతకం కూడా సాధించలేకపోయిందని అన్నారు. అందుకే తెలంగాణ నుంచే దేశానికి ఈసారి ఒలింపిక్స్ లో బంగారు పతకం సాధించాలనే కసి, పట్టుదలతో పనిచేస్తున్నామని చెప్పారు.

# నేటినుంచే గ్రూప్-1 మెయిన్స్

(మొదటి పేజీ తరువాయి)..



పరీక్షలు వాయిదా వేస్తున్నట్టుగానీ, 29 జీవోను రద్దు చేస్తున్నట్టు లేదంటే సవరిస్తామంటూ ఎలాంటి ప్రకటనను అటు ప్రభుత్వం, ఇటు టీజీపీఎస్సీ ఇవ్వలేదు. అనేక ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నా, అభ్యర్థులు ఆందోళన చేస్తున్నా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను నిర్వహించడానికే ప్రభుత్వం మొగ్గు చూపింది. దీంతో ఉత్కంఠకు తెరపడింది. సోమవారం నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతాయి. రాష్ట్రంలో 2011 తర్వాత గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ఇప్పుడే జరుగుతున్నాయి. దీంతో అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లు చేసింది. ఏ విధమైన పొరపాట్లకు తావు లేకుండా, అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నది. ఇంకోవైపు అభ్యర్థుల ఆందోళనల నడుమ పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. నిఘా నీడలో ఈ పరీక్షలు జరగబోతున్నాయి. హైదరాబాద్‌లో ఎనిమిది, రంగారెడ్డిలో 11, మేడ్చల్ మల్కాజిగిరిలో 27 కలిపి మొత్తం 46 పరీక్షా కేంద్రాల్లో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను నిర్వహిస్తున్నారు. 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఈ ఏడాది ఫిబ్రవరి 19న గ్రూప్-1 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-1 ప్రిలిమినరీ రాతపరీక్షను జూన్ తొమ్మిదిన నిర్వహించింది. ఈ పరీక్షకు 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా, 3.02 లక్షల మంది హాజరయ్యారు. వారిలో 31,383 మంది అభ్యర్థులు గ్రూప్-1 మెయిన్స్‌కు ఎంపికయ్యారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద చీఫ్ సూపరింటెండెంట్ రూమ్, పరిసర ప్రాంతాలన్నింటిలోనూ సీసీ టీవీలను ఏర్పాటు చేసి అధికారులు పర్యవేక్షిస్తున్నారు. టీజీపీఎస్సీ కార్యాలయంలో పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించేందుకు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు తీసుకునేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతాయి. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులకు అనుమతి ఉంటుంది. మధ్యాహ్నం ఒకటిన్నర తర్వాత పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులకు అనుమతి ఉండబోదని అధికారులు స్పష్టం చేశారు. సకాలంలో చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు ప్రత్యేక బస్సులను నడపనున్నట్టు ఆర్టీసీ అధికారులు తెలిపారు

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066